FOR ADS......
ఆకాంక్ష
CONTACT:
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
ఆకాంక్ష
akankshanews.com

ప్రచురణ : తెలంగాణ  సంపుటి : 01  సంచిక :150  ఎడిటర్ : పెనగొండ సతీష్  పేజిలు : 08,  వెల. 5రూ/  బుధవారం- 21 - జనవరి - 2026

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు: హైకోర్టు కీలక ఆదేశాలు



వాహనం లాక్కోవడం, సీజ్ చేయడం సరికాదన్న హైకోర్టు

వాహనదారుడు చెల్లిస్తేనే చలానా మొత్తం తీసుకోవాలన్న హైకోర్టు

వాహనదారుడికి చెల్లించడం ఇష్టంలేకపోతే నోటీసులు జారీ చేయాలన్న హైకోర్టు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు వాహనాల పెండింగ్ చలాన్‌లపై కీలక ఆదేశాలు జారీ చేసింది. పెండింగ్ చలాన్‌ల మిగతా..2లో

## మీడియాకు పాకిస్థాన్ ఫోబియా ఉందన్న ఫరూక్ అబ్దుల్లా



పొరుగు దేశాలను మార్చలేమని వాజపేయి చేసిన వ్యాఖ్యల ప్రస్తావన

దేశం కోసం తాము బుల్లెట్లను ఎదుర్కొందన్న ఫరూక్ అబ్దుల్లా

ఢిల్లీ : మీడియాకు పాకిస్థాన్ ఫోబియా ఉందని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు, జమ్ము కశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో భారత్ చర్చలు జరపాలా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. పొరుగు దేశాలను మార్చలేమని గతంలో మాజీ ప్రధాని వాజపేయి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. భారతదేశం కోసం తాము గతంలో బుల్లెట్లను ఎదుర్కొన్నామని ఫరూక్ అబ్దుల్లా మీడియాతో అన్నారు. అవసరమైతే దేశం కోసం మళ్ళీ బుల్లెట్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీలు జమ్ము కశ్మీర్‌లో రాళ్ల దాడులు, ఉగ్రవాదాన్ని తిరిగి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకున్నాయని బీజేపీ చేసిన ఆరోపణలను ఫరూక్ అబ్దుల్లా ఖండించారు. మిగతా..2లో

## హరీశ్‌రావును చూస్తే రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోంది



2

- సుప్రీంకోర్టు చెప్పినా.. రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడమేంటని మండిపడ్డారు.
- రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇవ్వడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## దావోస్‌లో తెలంగాణ తొలి విజయం..
## 'ఫ్యూచర్ సిటీ'లో భాగస్వామి కానున్న UAE

- స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో వేదికగా జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ తొలి విజయం సాధించింది.
- దావోస్‌లో తెలంగాణ తొలి విజయం.. 'ఫ్యూచర్ సిటీ'లో భాగస్వామి కానున్న




హైదరాబాద్: : స్విట్జర్లాండ్‌లోని దావోస్ లో వేదికగా జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణ తొలి విజయం సాధించింది. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి బృందం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక మంత్రి హెచ్‌ఈ అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రి భేటీ అయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతోన్న 'భారత్ ఫ్యూచర్ సిటీ' అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి యూఏఈ ప్రభుత్వం సంసిద్ధత వ్యక్తం చేసింది. ఈ భేటీలో సీఎం రేవంత్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ సమీపంలో నిర్మించనున్న 'ఫోర్త్ సిటీ' ప్రాజెక్టును వివరంగా వివరించారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా రూపొందుతున్న మిగతా..2లో

## హరీశ్ రావు విచారణ.. జూబ్లీహిల్స్
## పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత

- జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు ర్యాలీగా బయలుదేరిన వెళ్లిన ఎమ్మెల్యేలు
- పోలీసులకు వ్యతిరేకంగా బీఆరస్ శ్రేణుల నినాదాలు
- పోలీసులు, బీఆరస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట



హైదరాబాద్ : బీఆరుస్ సీనియర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు సిట్ విచారణ నేపథ్యంలో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట సాయంత్రం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో హరీశ్ రావుకు నోటీసులు జారీ చేయడం కక్షపూరిత చర్య అని, రానున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అధికార పార్టీ కావాలనే విచారణ పేరుతో వేధిస్తోందని ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి, కౌశిక్ రెడ్డి, సంజయ్?లు తెలంగాణ భవన్ నుంచి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లారు. మిగతా..2లో

## 200 శాతం టారిఫ్‌లు విధిస్తాం..
## ఫ్రాన్స్ కు ట్రంప్?



2

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకింగ్ ప్రకటన చేశారు.
- 200 శాతం టారిఫ్ లు విధిస్తాం.. ఫ్రాన్స్ కు ట్రంప్ బెదిరింపులు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో షాకింగ్? ప్రకటన చేశారు. ఫ్రాన్స్‌పై భారీగా సుంకాలు విధిస్తానని బెదిరింపులకు దిగారు. గాజా పునర్నిర్మాణం కోసం ఆయన ప్రతిపాదించిన 'బోర్డ్ ఆఫ్ పీస్'లో చేరడానికి ఫ్రాన్స్ నిరాకరించిన విషయం తెలిసిందే. దీనిపై ఆగ్రహంతో ఉన్న ట్రంప్?..

## కేరళలో అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం
## ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం

- మంగళవారం ప్రారంభమైన కేరళ అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను గవర్నర్ చదవలేదన్న పినరయి

ఢిల్లీ : కేరళలో మంగళవారం ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్ ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగ కాపీలో కొన్ని అంశాలను చదవలేదని ముఖ్యమంత్రి పినరయి విజయన్ పేర్కొన్నారు. అర్లేకర్ సభ నుంచి నిష్క్రమించిన అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడారు. ప్రసంగంలో 12వ పేరా నుంచి 15 పేరా వరకు చదవలేదని స్పీకర్ కు వెల్లడించారు. గవర్నర్ చేసిన పని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.



### ముఖ్యమైన అంశాలను విస్మరించారు!

ప్రసంగం అనంతరం గవర్నర్ సభనుంచి వెళ్లిపోయిన తర్వాత ముఖ్యమంత్రి పినరయి విజయన్ మాట్లాడారు. గవర్నర్ ప్రసంగించని పేరాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే కొన్ని ముఖ్యమైన అంశాలున్నట్లు పేర్కొన్నారు. ఆర్థిక సంక్షోభం, పెండింగ్ బిల్లులు వంటి అంశాలను గవర్నర్ విస్మరించినట్లు తెలిపారు. 12వ పేరాలో సమాఖ్య విధానం, కేంద్రం తీసుకుంటున్న చర్యల గురించి, 15వ పేరాలో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభం వంటి విషయాలున్నట్లు ఆయన చెప్పారు. అయితే, వాటి గురించి గవర్నర్ ప్రసంగించకపోవడం మిగతా..2లో

## జాతీయ భద్రతకు పెను ముప్పుగా
## అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైటు

- అక్రమ వలసలు, అర్బన్ నక్సలైట్ల గురించి ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు
- కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల
- కోసం అక్రమ వలసదారులకు రక్షణ కల్పిస్తున్నాయని విమర్శలు



ఢిల్లీ : అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైట్లు జాతీయ భద్రతకు పెను ముప్పు అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన వారిని గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపాలని పేర్కొన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ ప్రమాణ స్వీకారం సందర్భంగా పార్టీ ప్రధాన కార్యాలయంలో మోదీ ప్రసంగించారు. ఈ క్రమంలో అర్బన్ నక్సలైట్లు, ఓటు బ్యాంకు రాజకీయాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. అర్బన్ నక్సలైట్లు, జనాభా అసమతుల్యత కూడా దేశం ముందున్న ముఖ్యమైన సవాళ్లని ప్రధాని మోదీ తెలిపారు. ప్రపంచానికి తామే అధిపతులమని భావించే కొన్ని సంపన్న, శక్తివంతమైన దేశాలు కూడా మిగతా..2లో

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం..
## వైసీపీ ఫేక్ ప్రచారంపై ఏపీ ప్రభుత్వం ఫైర్..




2

- దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావించింది.
- ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో వైసీపీ దుష్ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది..

## ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో
# చేతులు కలిపిన యూఏఈ

- రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ బృందాన్ని కలిసిన యూఏఈ మంత్రి
- ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడానికి టాస్క్?ఫోర్స్ ఏర్పాటు చేయాలన్న మంత్రి
- తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాన్ని వివరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




2లో..

హైదరాబాద్ : భారత్ ఫ్యూచర్ సిటీని ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చేసేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణతో భాగస్వామ్యం కుదుర్చుకోనున్నట్లు తెలిపింది. దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగంగా యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్ బిన్ తౌక్ అల్ మర్రీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందాన్ని కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మర్రీ మాట్లాడుతూ, తెలంగాణతో కలిసి పనిచేయడానికి సంతోషంగా ఉన్నామని అన్నారు. ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకువెళ్లడానికి రెండు ప్రభుత్వాలు అధికారులతో ఒక ఉమ్మడి టాస్క్?ఫోర్స్?ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతినిధి బృందం భారత్ ఫ్యూచర్ సిటీలో సహకారానికి గల అవకాశాలపై చర్చించింది. తెలంగాణ రైజింగ్-2047 విజన్?ను యూఏఈ మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై
## డిప్యూటీ సీఎం ఆదేశాలివే..



2

★ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అమరావతిలోని సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

★ గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్టుల పురోగతి, అమలు వివరాలపై ప్రధానంగా చర్చించారు.

మొదటి పేజి తరువాయి

## ఫ్యూచర్ సిటీ కోసం తెలంగాణ ప్రభుత్వంతో చేతులు కలిపిన యూఏఈ

నిలపడమే తమ లక్ష్యమని తెలిపారు. దేశంలోనే తొలి నెట్-జీరో గ్రీన్?ఫీల్డ్ స్మార్ట్ సిటీగా 30,000 ఎకరాల్లో అభివృద్ధి చేయనున్న భారత్ ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి అవకాశాలపై చర్చించారు. విద్య, ఆరోగ్యం, ఏఐ, పరిశ్రమలు, నివాసాలు, వినోద రంగాలకు ప్రత్యేక జోన్?లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మారుబేని, సెమ్?కార్ప్ వంటి ప్రపంచ దిగ్గజ సంస్థలు ఇప్పటికే ఈ ప్రాజెక్టు కోసం చేతులు కలిపాయని అన్నారు. ఫ్యూచర్ సిటీలో జూను స్థాపించడం కోసం రిలయన్స్ గ్రూప్ వంతారాతో అవగాహన ఒప్పందం కుదిరిందని ముఖ్యమంత్రి వివరించారు.

## గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌పై డిప్యూటీ సీఎం ఆదేశాలివే..

అమరావతి, జనవరి 20: గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, 50 శాతం గ్రీన్ కవర్ ప్రాజెక్ట్‌లపై సంబంధిత అధికారులతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంగళవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలోని గ్రేట్ గ్రీన్ వాల్ 2030 నాటికి రాష్ట్రంలోని 1,034 కి.మీ తీరప్రాంతంలో 5 కిలోమీటర్ల వెడల్పు గ్రీన్ బెల్ట్‌గా ఏర్పడి ప్రధాన పర్యావరణ ప్రాజెక్ట్‌గా రూపాంతరం చెందాలని పవన్ ఆదేశించారు. ఇది తుఫాన్‌లు, సముద్ర మట్టం పెరుగుదల, కోత నుంచి రక్షించడానికి 'జీవన పర్యావరణ కవచం'ను ఏర్పరుస్తుందని ఆయన అన్నారు. ఈ నిర్ణయం అమలయితే.. జీవవైవిధ్యం, జీవనోపాధిని పెంచుతుందని ఆకాంక్షించారు. ఆఫ్రికన్ గ్రేట్ గ్రీన్ వాల్ చొరవ నుంచి ప్రేరణ పొందిందని.. మడ అడవులు, సరుగుడు, ఇతర ఉప్పునీటిని తట్టుకునే చెట్ల తోటలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు బుదితి రాజశేఖర్, కృష్ణ బాబు సహా పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలెప్మెంట్ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రతకు పెను ముప్పుగా అక్రమ వలసదారులు, అర్బన్ నక్సలైటు

అక్రమ వలసదారులను గుర్తించి వెనక్కి పంపిస్తున్నాయని, వారి చర్యలను ఎవరూ ప్రశ్నించడం లేదని మోదీ అన్నారు. " ప్రపంచంలో ఏ దేశం అక్రమ వలసదారులను అంగీకరించదు. అక్రమ వలసదారుల్ని గుర్తించి వారి దేశాలకు తిరిగి పంపడం అవసరం. దేశ ప్రజలకు, పేదలకు దక్కాల్సిన సౌకర్యాలను దోచుకోవడానికి భారత్ ఎప్పటికీ అక్రమ వలసదారులను అనుమతించదు." అని మోదీ పేర్కొన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అక్రమ వలసదారులకు రక్షణ కల్పిస్తున్నాయని ప్రధాని మోదీ మండిపడ్డారు. మనం వారి ముసుగు తొలగించి ప్రజల ముందు నిజ స్వరూపాన్ని బట్టబయలు చేయాలన్నారు. దేశం ఎదుర్కొంటున్న మరొక ప్రధాన సవాల్ అర్బన్ నక్సలైట్ల అని, వారు ప్రపంచవ్యాప్తంగా తమ ప్రాభవాన్ని విస్తరిస్తున్నారని మోదీ చెప్పుకొచ్చారు. తన గురించి, తమ ప్రభుత్వం గురించి అప్పుడప్పుడు సానుకూలంగా మాట్లాడే వ్యక్తులను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. "ఏడాదికి ఒకటి రెండుసార్లు మోదీ గురించి సానుకూలంగా ట్వీట్ చేసినా, టీవీలో పాజిటివ్‌గా మాట్లాడినా లేదా వార్తాపత్రికలో సానుకూలంగా రాసినా కొంతమంది జర్నలిస్టులు వారిని అవమానిస్తున్నారు. నా గురించి సానుకూలంగా ఉండేవారిని వేధించి అంటరానివారిగా చేస్తారు. ఇది అర్బన్ నక్సలైట్ల శైలి. ఏళ్ల తరబడి బీజేపీని ఏకాకిని చేసి, అంటరాని పార్టీగా చూశారు. అయితే ఇప్పుడు దేశం ఆ ఎత్తుగడలను గుర్తిస్తోంది. అర్బన్ నక్సలైట్లు దేశానికి హాని చేయడానికి నిరంతరం పనిచేస్తున్నారు. బీజేపీ సంస్థాగత బలం, సిద్ధాంతం ద్వారా అర్బన్ నక్సలైట్లను మనం ఓడించాలి.

## బలవంతంగా ట్రాఫిక్ చలాన్లు వసూలు చేయవద్దు: హైకోర్టు కీలక ఆదేశాలు

విషయంలో వాహనదారులను బలవంత పెట్టవద్దని ట్రాఫిక్ పోలీసులను హైకోర్టు ఆదేశించింది. ట్రాఫిక్ పోలీసులు బలవంతంగా చలాన్?లు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై న్యాయవాది విజయ్ గోపాల్ వాదనలు వినిపించారు. పెండింగ్ చలాన్?ల వసూలు కోసం ట్రాఫిక్ పోలీసులు వాహనదారులను ఇబ్బంది పెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో హైకోర్టు ట్రాఫిక్ పోలీసులకు ఈ ఆదేశాలు జారీ చేసింది. చలాన్?లు చెల్లించాలని వాహనాల తాళాలు లాక్కోవడం, వాహనాన్ని ఆపడం వంటి చర్యలకు పాల్పడవద్దని ట్రాఫిక్ పోలీసులకు సూచించింది. వాహనం ఆపినప్పుడు వాహనదారు స్వచ్ఛందంగా చలాన్?లు చెల్లిస్తే పోలీసులు వసూలు చేయవచ్చని పేర్కొంది. వాహనదారులు చలానా చెల్లించడానికి ఇష్టపడకుంటే చట్ట ప్రకారం వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించింది.

## హరీశ్ రావు విచారణ.. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎదుట ఉద్రిక్తత

అక్కడ పోలీసులకు వ్యతిరేకంగా, హరీశ్ రావుకు అనుకూలంగా బీఆరచవతీతీచస్ శ్రేణులు నినాదాలు చేశారు. ఈ క్రమంలో పోలీసులు, బీఆరచవతీతీచస్ శ్రేణుల మధ్య స్వల్ప తోపులాట చోటు చేసుకుంది. పోలీసులు బీఆరచవతీతీచస్ కార్యకర్తలను చెదరగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. మరోవైపు, హరీశ్ రావు విచారణ ముగియనున్న నేపథ్యంలో బీఆరచవతీతీచస్ శ్రేణులు పెద్ద ఎత్తున అక్కడికి తరలి వస్తున్నారు.

## 200 శాతం టారిఫ్ లు విధిస్తాం.. ఫ్రాన్స్ కు ట్రంప్

ఆదేశంపై టారిఫ్స్ బాంబ్ పేల్చారు. ఫ్రాన్స్ నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే వైన్, షాంపైన్‌లపై ఏకంగా 200 శాతం టారిఫ్ విధిస్తానని బెదిరింపులకు దిగారు. అప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మానుయెల్ మాక్రాన్ ఖచ్చితంగా దారికి వస్తాడని, బోర్డ్ ఆఫ్ పీస్ లో చేరుతాడని వ్యాఖ్యానించారు. ఈ మేరకు తన సొంత సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్‌లో పోస్టు చేశారు. అంతేకాదు గ్రీన్‌లాండ్‌కు సంబంధించిన మాక్రాన్? నుంచి తనకు వచ్చిన ఓ ప్రైవేట్ సందేశాన్ని కూడా ట్రంప్ ట్రూత్ పోస్టులో పంచుకున్నారు. గాజాలో కొనసాగుతున్న సంఘర్షణకు ముగింపు పలకడం, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా అమెరికా 'బోర్డ్ ఆఫ్ పీస్'ను ఏర్పాటు చేసింది. గాజాలో పరిస్థితిని పర్యవేక్షించడం, మానవతా సహాయం, పునర్నిర్మాణం, సంఘర్షణ నివారణకు సంబంధించిన చర్యలను ఈ బోర్డు సమన్వయం చేస్తుంది. ఇందులో చేరాలని భారత్? సహా పలు దేశాలకు ట్రంప్ ఆఫర్ చేశారు. అయితే ఈ ప్రతిపాదనపై భారత్ నుంచి ఇప్పటివరకు అధికారిక స్పందన రాలేదు. భారత్ ఈ చొరవలో భాగమైతే, పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియలో తన పాత్ర మరింత బలోపేతం కావచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక ఈ బోర్డులో చేరేందుకు ఫ్రాన్స్ విముఖత వ్యక్తం చేసి.. ట్రంప్ ఆగ్రహానికి గురవుతోంది.

## హరీశ్‌రావును చూస్తే రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోంది

మండిపడ్డారు. రాజకీయ వేధింపులే కాంగ్రెస్ పార్టీకి ఏకైక అజెండాగా మారిపోయిందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎలాంటి పస లేదని సుప్రీంకోర్టే చెప్పిందని తెలిపారు. సుప్రీంకోర్టు చెప్పడమే కాకుండా కేసును కూడా కొట్టేసిందని అన్నారు. సుప్రీంకోర్టు చెప్పినా.. రేవంత్ రెడ్డి సర్కార్ నోటీసులు ఇవ్వడమేంటని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి బావమరిది సుజన్ రెడ్డికి బొగ్గు గనుల కేటాయింపు కుంభకోణాన్ని బయటపెట్టినందుకే రేవంత్ సర్కార్ డ్రామాలు ఆడుతుందని కేటీఆర్ విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని అన్నారు. హరీశ్‌రావును చూసి రేవంత్ సర్కార్‌కు వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా ఎదుర్కోలేకే తప్పుడు కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని అన్నారు. చట్టం, న్యాయస్థానాలపై తమకు పూర్తి గౌరవం ఉందని కేటీఆర్ తెలిపారు. ఏ విచారణకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బెదిరింపులకు బీఆర్ఎస్ నేతలు భయపడరని తేల్చిచెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామన్నారు.

## దావోస్‌లో తెలంగాణ తొలి విజయం.. 'ఫ్యూచర్ సిటీ'లో భాగస్వామి కానున్న

ఈ నగరం భారత్ గర్వించదగ్గ ప్రాజెక్టుగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్ట్ విశేషాలను తెలుసుకున్న యూఏఈ ప్రతినిధులు, నగరాభివృద్ధిలో తమ దేశానికి ఉన్న అనుభవాన్ని మరియు సాంకేతికతను తెలంగాణతో పంచుకోవడానికి ఆసక్తి చూపారు. ఈ భేటీ కేవలం చర్చలకే పరిమితం కాకుండా, ప్రాజెక్టుల అమలును వేగవంతం చేసేందుకు ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ, యూఏఈ ప్రభుత్వాల ఉన్నతాధికారులతో కూడిన ఒక సంయుక్త టాస్క్‌ఫోర్స్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ టాస్క్‌ఫోర్స్ పెట్టుబడుల పర్యవేక్షణ, ప్రాజెక్ట్ రూపకల్పన ఇతర మౌలిక సదుపాయాల అంశాలను సమన్వయం చేయనున్నట్లుగా తెలుస్తోంది.

బాపూజీ వర్ధంతి వేడుకల ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టండి : అదనపు కలెక్టర్

తెలంగాణ రైజింగ్ - 2047

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను మంత్రి అబ్దుల్లాకు వివరించారు. రాబోయే 25 ఏళ్లలో తెలంగాణను ప్రపంచ ఆర్థిక హబ్‌గా మార్చడమే తమ లక్ష్యమని, ఇందులో భాగంగా మౌలిక సదుపాయాలు,

## కేరళలో అసెంబ్లీలోనూ గవర్నర్ వివాదం- ప్రసంగంలో కొన్ని పేరాలు చదవలేదన్న సీఎం

మొదటి పేజి తరువాయి

రాజ్యాంగ స్ఫూర్తికి, సభా పద్ధతులకు విరుద్ధమని అన్నారు. గవర్నర్ విస్మరించిన అంశాలను జోడించి మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్ని ప్రామాణిక పత్రంగా అంగీకరించాలని స్పీకర్ ను అభ్యర్థించారు.

కేంద్రంపై విమర్శలు గుప్పించిన విజయన్

మరోవైపు, కేంద్ర ప్రభుత్వంపై ముఖ్యమంత్రి విజయన్ విమర్శలు గుప్పించారు. ఆర్థిక సమాఖ్య విధానం, రాజ్యాంగ విలువలను కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తోందని మండిపడ్డారు. ఫలితంగా కేరళ తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కొంటోందన్నారు. రాష్ట్ర శాసనసభ ఆమోదించిన బిల్లులు చాలా కాలంగా పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం ఈ అంశంపై సుప్రీం కోర్టును ఆశ్రయించిందని తెలిపారు. అయితే అందుకు సంబంధించిన విషయాలు 12, 15వ పేరాలో ఉన్నాయని పేర్కొన్నారు. అయితే సభా నిబంధనల ప్రకారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగాన్నే అధికారికంగా భావిస్తామని స్పీకర్ తెలిపారు. కొన్ని అంశాలను వదిలేస్తూ గవర్నర్ చేసిన ప్రసంగాన్ని అధికారికంగా గుర్తించబోమన్నారు. మంత్రివర్గం ఆమోదించిన ప్రసంగం కాపీలను మీడియాకు అందజేయాలని స్పీకర్ ఆదేశించారు.

### అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం

వివాదం నేపథ్యంలో క్యాబినెట్ ఆమోదించిన విధాన పత్రాన్నే గవర్నర్ ప్రసంగంగా స్పీకర్ గుర్తించారు. ఈ క్రమంలో ఆ ప్రసంగంలోని అంశాలపై ప్రతిపక్ష నేత వీ.డి. సతీశన్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆర్థిక వ్యవస్థ అతలాకుతమైందని, అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలమైందని ఎండగట్టారు. గవర్నర్ ప్రసంగం అంతా అబద్ధాలు, అర్ధసత్యాలమయంగా ఉందన్నారు. రాష్ట్రంలోని పలు కీలక రంగాలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఆరోగ్య రంగం ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని చెప్పుకొచ్చారు. అడవిజంతువుల దాడులను అరికట్టేందుకు విజయన్ సర్కార్ చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. మత్స్యకారుల జీవన పరిస్థితి దయనీయంగా తయారైందన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ నిధులు వినియోగంలో కూడా ప్రభుత్వం విఫలమైందన్నారు. విజయన్ సర్కార్ తమ ఆ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రకటనలు చేస్తున్నట్లు తీవ్రస్థాయిలో స్పందించారు. ఇదిలా ఉండగా, గవర్నర్ ప్రసంగం విషయంలో అసెంబ్లీలో జరిగిన వివాదంపై కూడా సతీశన్ స్పందించారు. కేబినెట్ ఆమోదించిన అంశాలను ప్రసంగంలో విస్మరించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఎన్నికైన ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగాన్ని గవర్నర్ కు మార్చే హక్కు లేదన్నారు. ఈ విషయంలో సీఎం అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నట్లు చెప్పారు.

తమిళనాడు శాసనసభ నుంచి గవర్నర్ వాకౌట్

మరోవైపు, తమిళనాడు శాసనసభ సమావేశాల్లోనూ కీలక పరిణామం చోటుచేసుకుంది. శాసనసభ సమావేశాల్లో గవర్నర్ ఆర్ ఎన్ రవి తన ప్రసంగాన్ని చదవకుండా మధ్యలోనే వాకౌట్ చేశారు. తమిళతల్లి ప్రార్థనా గీతం తర్వాత జాతీయగీతం ఆలపించాలని సభాపతిని గవర్నర్ కోరారు. అయితే గవర్నర్ నిరాకరించడంతో ఆయన వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అన్ని శాసనసభల్లోనూ గవర్నర్ ప్రసంగానికి ముందు, తర్వాత జాతీయగీతాన్ని పాడతారని, ఇక్కడ ప్రసంగానికి ముందు ఆలపించాలని అభ్యర్థించినా ఉద్దేశపూర్వకంగానే నిరాకరించారని లోక్ భవన్ తెలిపింది.

## రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం: సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ముందుంటారని స్పష్టం చేసారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్ లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది: ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలని వెల్లడించారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారనున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలి, ఏపీకి రావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రోత్సహిస్తుందని తెలిపారు. వచ్చే 3-4 ఏళ్లలో ప్రకృతి సేద్యం లక్ష్యంగా: గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు. ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా: ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబు లు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు: ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి పనిచేసేందుకు యూఏఈ అంగీకారం తెలిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్ ఏర్పాటు సహా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామని మార్రీ తెలిపారు. ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి సీఎం చంద్రబాబు వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్తో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్‌తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు లోకేశ్ , టీజీ భరత్ పాల్గొన్నారు.

## అమరావతిలో ఎన్టీఆర్ విగ్రహం.. వైసీపీ ఫేక్ ప్రచారంపై ఏపీ ప్రభుత్వం ఫైర్..

మొదటి పేజి తరువాయి

అమరావతి, జనవరి20 : దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు విషయంలో వైసీపీ దుష్ప్రచారంపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయింది. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు నేపథ్యంలో కులాల మధ్య వైసీపీ చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తింది. ఫేక్ ఐడీలతో వైసీపీ సోషల్ మీడియా టీమ్ దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసింది.

### తెలుగు ఫ్రైడ్ థీమ్‌తో ఎన్టీఆర్ విగ్రహం..

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటుకు నిధుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. అమరావతిలో తెలుగు ఫ్రైడ్




థీమ్‌తో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. గుజరాత్ ఫ్రైడ్ పేరుతో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అదే తరహాలో తెలుగు ఫ్రైడ్ పేరుతో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేలా కూటమి సర్కార్ కసరత్తు చేస్తోంది. టూరిజాన్ని ఆకర్షించేలా.. ఎన్టీఆర్ విగ్రహం, ఫ్యూచర్ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

### పీపీపీ పద్ధతిలో..

ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, పార్కును పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసేలా ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు రూపొందించింది. ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేయాలని నీరుకొండ గ్రామస్తులు కూడా కోరారని ప్రభుత్వం స్పష్టం చేసింది. కులాల మధ్య చిచ్చు పెట్టేలా వైసీపీ వ్యవహరిస్తే... చర్యలు తీసుకోవాలని సర్కార్ భావిస్తున్నట్లు సమాచారం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఉండగానే దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసేందుకు గత జగన్ ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసిందని కూటమి నేతలు గుర్తుచేశారు.

## కొలంబస్ నుంచి చంద్రబాబు దాకా

చంద్రబాబు మాటలు విన్నప్పుడల్లా కొలంబస్? గుర్తుకువస్తాడు. 15వ శతాబ్దంలో స్పానిష్? రాజుల పనుపున 'కొత్త భూభాగాలను కనుగొన్న ఇటాలియన్? నావికుడు కొలంబస్? మాత్రమే కాదు. ప్రపంచంలోని 85 శాతాన్ని 500 ఏండ్లపాటు వలసలుగా పాలించి, వాటిని ఎంతగానో అభివృద్ధి చేసిన 'యూరోపియన్? రాజ్యాలూ గుర్తుకువస్తాయి. అంతేకాదు. వారు ప్రపంచ ప్రజలకు తమ మతాన్ని, భాషలను, సంస్కృతిని, జీవన విధానాలను 'నేర్పి, శ్వేతజాతి దురహంకారాన్ని కూడా పరిచయం చేసి, 'నాగరికులుగా మార్చటం కూడా గుర్తుకువస్తుంది. ఇది రాయటం ప్రత్యేకంగా చంద్రబాబును విమర్శించేందుకు కాదు. తమను తాము అధికులమని, నాగరికులమని, తమకు సంబంధించిన అంశాలు, లక్షణాలు అన్నీ గొప్పవని భావించేవారు ఇతరులను చిన్నచూపు చూడటం, దురహంకారంతో మాట్లాడటం మొదటి నుంచి ఉన్నదే. అయితే ఈ చరిత్ర, క్రిస్టఫర్? కొలంబస్?తో ఆరంభించి చూడటానికి కారణాలున్నాయి. అప్పటి నుంచి మొదలుకొని దాదాపు ప్రపంచమంతా మానవజాతి చరిత్రలోనే మొదటిసారిగా 'వలసవాదం' అనే కొత్తదశలోకి ప్రవేశించింది. అది రెండు పార్శ్వాలుగా పనిచేసింది. వలసలతో భూభాగాలను ఆక్రమించి అక్కడి సహజ వనరులను, మానవ వనరులను, మార్కెట్లను దోచుకొని రాజకీయంగా నియంత్రించే మెటీరియల్? పార్శ్వం ఒకటి. అక్కడి ప్రజల మతాలు, భాషలు, సంస్కృతులు, జీవన విధానాలు, భావజాలాలను హీనమైనవంటూ కొట్టివేసి, కించపరచి, తమ వాటిని నేర్పటం, బలవంతంగా రుద్దటం ద్వారా ఆ ప్రజలను తమకు తాము కాకుండా చేయటం, వలస పాలకుల మూసలోకి మార్చే సాంస్కృతిక పార్శ్వం రెండవది. ఈ రెండు పార్శ్వాలలో కనిపించే ఫిలసాఫికల్? సూత్రం ఒకటే. మేము అభివృద్ధి చెందాము. అభివృద్ధికి తగిన సాధనాలు మా వద్ద ఉన్నాయి.. ఆ కారణంగా మాకు సహజమైన రీతిలో కొన్ని హక్కులు, అధికారాలు లభిస్తాయి. ఇతరులు వెనుకబడిన వారు. వారిని దోపిడీ చేయడం మాకు సహజమైన రీతిలో లభించే హక్కు, అధికారం. అక్కడ దోపిడీ కోసం వనరులను వెలికితీయటం, అవసరమైన నిర్మాణాలు చేపట్టటం, తమ ఉత్పత్తులకు మార్కెట్లు తయారు చేయటం, మనుషులను మాకు ఉపయోగపడేటట్లు మార్చటం వల్ల ఆ వలస దేశాలు 'అంతకుముందు కన్నా అభివృద్ధి చెందుతాయి.' కనుక 'మా వల్లనే మీరు అభివృద్ధి చెందారు సుమా' అని థియరీలు రాస్తారు. అక్కడి ప్రజలకు వివరించి నమ్మించజూస్తారు. ఇదంతా మొదటి పార్శ్వంలో ఇమిడి ఉన్న సూత్రం. ఇది 500 సంవత్సరాల వలస పాలనాచరిత్ర పొడవునా, అన్ని వలస రాజ్యాలు, అన్ని వలస దేశాలలో పాటించిన సూత్రమే. ఇదే సూత్రానికి, వలస సంప్రదాయానికి ఒక వర్తమాన వారసుడు చంద్రబాబు. ఆయనది అంతర్గత వలససూత్రం. రెండవ పార్శ్వానికి వస్తే ఇదే సూత్రీకరణను వలసవాదులు వర్తింపజేశారు. మీ మతాలలో అన్నీ లోపాలే ఉన్నాయి. మా మతం అన్ని విధాలా ఉత్కృష్టమైనది. మీవి మొరటుభాషలు, మావి నాగరికమైనవి కావటమే కాదు. ఇవి నేర్చుకుంటేనే మీకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. మా భాష మాట్లాడితే సమాజంలో గౌరవం ఉంటుంది. మా భాషలలో గొప్ప సాహిత్యం ఉంది. తత్వశాస్త్రాలు ఉన్నాయి. ఇవి నేర్చుకుంటే ఉన్నత విద్యావకాశాలు, మా దేశాలలో విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వస్త్రధారణ, ఆహార విహారాలు, నలుగురిలో నడుచుకునే తీరు వంటివి కూడా మావే మెరుగైనవి.. అందువల్ల వాటిని అనుసరించండి.. మా నుంచి నేర్చుకోండి.. లేనట్టయితే మిమ్ములను హేళన చేస్తాము.. అవమానాలకు గురి చేస్తాం



అనే రీతిలో వ్యవహరిస్తారు. ఈ విధమైన రెండవ పార్శ్వం కూడా వలస పాలకుల నుంచి వలస దేశాలు అన్నిటా కనిపించింది. ఇందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అన్నీ చరిత్రలో నమోదైనవే. చంద్రబాబు ఈ విధమైన వలస సంప్రదాయానికి కూడా ఒక వర్తమాన వారసుడు. గమనించవలసిందేమంటే, యూరోపియన్? వలస పాలకులు తాము అనుసరించిన ఈ రెండు పార్శ్వాల గురించి ఎంత మాత్రం దాపరికం లేకుండా మాట్లాడారు, పుస్తకాలు రాశారు, చట్టాలను సైతం చేశారు. ఇటలీ, స్పెయిన్?, పోర్చుగల్?, ఇంగ్లాండ్?, నెదర్లాండ్స్?, ఫ్రాన్స్? ఎవరూ ఇందుకు మినహాయింపు కారు. కొలంబస్? కాలంలో మొట్టమొదటి వలసగా మారిన కరీబియన్? దీవుల నుంచి మొదలుకొని ఉత్తర, దక్షిణ అమెరికాలు, ఆఫ్రికా, ఆసియా, తూర్పు ఆసియా వరకు ఇదే కనిపిస్తుంది. అన్ని చోట్లా దోచుకోవటం మిమ్మల్ని అభివృద్ధి చేశామనటం, అందరి మతాలు, భాషలు, సంస్కృతులను దెబ్బతీసి కించపర్చటం, మిమ్ములను నాగరికులు చేశామనటం.. ఈ రెండు విధాలైన వలసవాద, సామ్రాజ్యవాద సంప్రదాయాలకు వారసుడు చంద్రబాబు. తనతోపాటు అదే విధంగా మాట్లాడే మరికొందరి గుంపు. అదే భావజాలాన్ని తమ ప్రాంతపు సామాన్య ప్రజలలోకి కూడా కొంతవరకు ఎక్కించగలిగారు. బయటి పాలకులు 500 ఏండ్లలో ఇంతకన్నా తీవ్రమైన దుర్మార్గాలకు కూడా తలపడ్డారు. ఎన్నోచోట్ల, ముఖ్యంగా చిన్న సమాజాలలో, వారి స్వంత స్థానిక భాషలు అన్నవే లేకుండా చేశారు. ఆ భాషలలో విద్యాబోధనలు ఆపటం, ఇతరత్రా కమ్యూనికేషన్? సదుపాయాలు, ప్రచురణలు లేకుండా చేయటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నిలిపివేయటంతో కొత్త తరాలు వచ్చే కొద్దీ ప్రజల సొంత భాషలు, సంస్కృతులు లేకుండాపోయాయి. ఈ ప్రభావం ఎంత తీవ్రంగా పని చేసిందో తెలుసుకోవాలంటే ఆఫ్రికాను ఉదాహరణగా తీసుకోవాలి. ఆ సువిశాల ఖండంలో వేలాది తెగలు, భాషలు ఉండేవి. వలస కాలంలో తెగలు కొనసాగినా భాషలు మాయమవుతుండటంతో భాషా వలసవాదానికి వ్యతిరేకంగా మేధావులు, రచయితలు ఉద్యమాలు చేశారు. దానిని ఆఫ్రికన్? సంస్కృతులు, స్వాతంత్ర్యాల పరిరక్షణలో భాగంగా మార్చారు. తెలంగాణ భాషా సంస్కృతుల విషయంలో చంద్రబాబు వంశస్తులైన కోస్తా వలస పాలకులు అనుసరిస్తూ పోయింది కూడా ఈ విధమైన అంతర్జాతీయ వలస పాలనా సంప్రదాయాన్నో, ఆధిపత్య ధోరణినే. కనుక, తెలంగాణను, హైదారాబాద్?ను అభివృద్ధి చేసింది తానేనని సగటున వారానికొకసారి ప్రకటించుకునే చంద్రబాబు నుంచి మొదలుకొని, ఇక్కడి వారికి వరిసాగు, వరి అన్నం, భాషతీరు, పిండివంటలు, పచ్చళ్లు, పండుగలు, కట్టుబాట్లు తామే నేర్పామని, సాహిత్యం తమదే తప్ప ఇక్కడేమీ లేదనే దురహంకారుల వరకు అందరినీ 500 ఏండ్లుగా వలస చరిత్రకు, సంప్రదాయానికి కొనసాగింపుగానే చూడాలితప్ప.. విడిగా కాదు. ఇతర దేశాల ప్రజలకు నాగరికత లేదని, వారిని నాగరికులుగా మార్చటం తమ గురుతర బాధ్యత అని పాశ్చాత్యులు కొందరు నిజంగానే నమ్మారు. దానితో ఆ బాధ్యతను నిర్వర్తించటాన్ని వైట్? మ్యాన్స్? బర్డెన్? అని పేరు పెట్టుకున్నారు. అదే పద్ధతిలో తెలంగాణను అభివృద్ధి పరచటం, ఇక్కడి వారిని నాగరికులుగా చేయడం కోస్తా మ్యాన్స్? బర్డెన్?గా చంద్రబాబు వంశస్తులు భావిస్తున్నట్టు కనిపిస్తున్నది. ఒక విచిత్రమేమిటంటే, ఆర్థికశాస్త్రంలో ఎంఏ చదివిన చంద్రబాబుకు కొన్ని ఆర్థిక సూత్రాలు బోధపడినట్టు లేవు. లేదా తెలియనట్టు నటిస్తున్నారు. పెట్టుబడిదారులు ఎక్కడికో వెళ్లి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సదుద్దేశంతో పోరు. అక్కడి వనరులను, ఇతర అవకాశాలను ఉపయోగించుకుని లాభపడేందుకు మాత్రమే పోతారు. యూరోపియన్లు ప్రపంచమంతటికి పోయినా, కోస్తా వారు తమిళనాడు, కర్ణాటక వెళ్లినా, తెలంగాణకు వచ్చినా, హైదరాబాద్?లో ఏదైనా చేసినా అంతేతప్ప మరొకటి కాదు. కోస్తా ధనిక వర్గాల ఈ విధమైన లాభాలవేట వల్లనే వారి స్వస్థలమైన కోస్తా అభివృద్ధిని గాలికి వదలటంతో వక్రీకృత అభివృద్ధి జరిగిందని అక్కడి ఉద్యమకారులు స్పష్టంచేస్తున్నారు.మరి తెలంగాణను ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పే తాము కోస్తాను, ఇతర ఆంధ్రా ప్రాంతాలను నిర్లక్ష్యం చేయటంలో పని చేసిన వలస సంప్రదాయ ఆర్థిక సూత్ర రహస్యాలేమిటో ఆర్థికశాస్త్ర అధ్యయనం చేసిన చంద్రబాబు వివరించాలి. తాము మద్రాసుతో విడిపోయిన తర్వాత తెలంగాణతో విలీనాన్ని, రాజధానిగా హైదరాబాద్?ను కోరుకున్నదే వాటిని అంతర్గత వలసలుగా మార్చుకునేందుకే కదా. వలసవాదులకు ఆ దోపిడీ ఫలితాలను తగినంతకాలం అనుభవించిన మీదట.. ఒక మానసిక స్థితి ఏర్పడుతుంది. అది తమ వలసలను కోల్పోయిన తర్వాత కూడా వదలిపోదు. గతం గుర్తుకువచ్చి బా ధ కలుగుతూ ఉంటుంది. వలస రాజ్యంలో తాము చేసిన 'అభివృద్ధి' తరచూ రాత్రి కలలోకి వచ్చి అ య్యో అదంతా కోల్పోయామే అని కలవరిస్తుంటా రు. మరునాడు పలవరిస్తుంటారు. ఆ మానసిక వ్యా ధికి ఒక చికిత్స ఉన్నది. అది, అటువంటి కలలు వ చ్చినా కనీసం మరునాడు పలవరింతలు ఆపి, తమ రాష్ట్రం అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించుకోవటం,

# సంపాదకీయం

## విధాన వైకల్యాలలో భారత దౌత్యనీతి

భారత విదేశాంగ విధానం ఎవరి పర్యవేక్షణలో అమలు అవుతున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని స్ఫుటంగా వ్యక్తీకరించడంలో, గట్టిగా సమర్థించడంలో ప్రభావదాయక పాత్ర నిర్వహిస్తోన్న విదేశాంగ మంత్రి జైశంకర్? అన్నది ఆ ప్రశ్నకు స్పష్టమైన సమాధానంగా కనిపిస్తోంది. అయితే సౌత్? బ్లాక్? (విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ నెలవు) విధానాలను నిర్ణయిస్తున్నది, నిర్దేశిస్తున్నది ఎవరు అని జైశంకర్? సైతం ఆశ్చర్యపోక తప్పని పరిణామాలు సంభవిస్తున్న రోజులివి. బంగ్లాదేశ్?తో సంబంధాల విషయంలో నెలకొన్న దౌత్యపరమైన గందరగోళ పరిస్థితులే అందుకొక తాజా నిదర్శనం. బంగ్లాదేశ్? మాజీ ప్రధాని ఖలీదా జియాకు నివాళులర్పించేందుకు జైశంకర్ 2025 డిసెంబర్ 31న ఢాకా వెళ్లారు. ఖలీదా మృతిపట్ల సంతాపం తెలుపుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాసిన ఒక వ్యక్తిగత లేఖను ఆమె కుమారుడు తారిక్? రెహమాన్?కు జైశంకర్? అందజేశారు. బంగ్లాదేశ్ భావి ప్రధాని అని అందరూ విశ్వసిస్తున్న తారిక్ రెహమాన్‌తో జైశంకర్? కరచాలనం చూస్తే, క్షీణించిన భారత్--బంగ్లాదేశ్? ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడే సూచనలు కనిపించాయి. ఇది జరిగిన రెండు రోజులకే బంగ్లాదేశ్? స్టార్? క్రికెటర్? ముస్తాఫిజుర్ రెహమాన్‌ను తాను కాంట్రాక్ట్ తీసుకున్న క్రీడాకారుల జాబితా నుంచి తొలగించాలని ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)ను భారత్ క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఆదేశించింది. ఆ ప్రైవేట్‌ఫ్రాంచైజీ మరో ఆలోచన చేయకుండా ఆ ఆదేశాన్ని శిరసావహించింది. దీనిపై బంగ్లాదేశ్? ప్రభుత్వం తీవ్రంగా ప్రతిస్పందించింది. ముస్తాఫిజుర్? రెహమాన్? తొలగింపునకు నిరసనగా తాము టీ 20 మ్యాచ్?లు భారత్?లో ఆడబోమని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డ్ ప్రకటించింది.సహజంగానే ఒక ప్రశ్న అనివార్యమవుతోంది: కేవలం 48 గంటల వ్యవధిలో--అత్యున్నత స్థాయి దౌత్య సమావేశం, ఒక క్రికెటర్?ను లక్ష్యంగా చేసుకున్న ఒక నిష్కారణ నిర్ణయం తీసుకోవడానికి మధ్య ఏమి జరిగింది? బంగ్లాదేశ్? ఆగ్రహపూరిత ప్రతిస్పందనను ప్రేరేపించింది ఏమిటి? చోటుచేసుకున్న మార్పుకు కారణమేమిటి? అంటే, హిందూత్వ తీవ్రవాదులు బంగ్లాదేశ్?కు వ్యతిరేకంగా ప్రారంభించిన ప్రచారోద్యమమేనని చెప్పక తప్పదు. బంగ్లాదేశ్?లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఢాకాలో ఎటువంటి రాజీ లేకుండా కఠిన వైఖరితో వ్యవహరించాలని మోదీ ప్రభుత్వాన్ని ఈ హిందూత్వ శక్తులు గట్టిగా డిమాండ్? చేశాయి. కేకేఆర్?పై ఉత్తరప్రదేశ్?కు చెందిన బీజేపీ శాసనసభ్యుడు సంగీత్? సోమ్? తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రత్యేకించి దాని యజమాని, బాలీవుడ్? సూపర్?స్టార్? షారుఖ్? ఖాన్?ను తీవ్రంగా తప్పుపట్టారు. ముస్తాఫిజుర్? రెహమాన్?తో కాంట్రాక్టు కుదుర్చుకున్న షారుఖ్? ఖాన్?ను 'దేశ ద్రోహి' అని సంగీత్? సోమ్ ఆరోపించారు. అయితే కేకేఆర్?కు షారుఖ్? ఖాన్? ఒక్కడే యజమాని కాదని, ఇంకా ఇద్దరు యజమానులున్నారని, వారు బాలీవుడ్? నటి జూహీ చావ్లా, ఆమె భర్త జై మెహతా అనే విషయాన్ని సంగీత్? సోమ్? తెలివిగా విస్మరించారు. మీ పేరులో ఖాన్ అని ఉంటే చాలు హిందూత్వ తీవ్రవాదుల కోపావేశాలకు మీరు తప్పక లక్ష్యమవుతారు సుమా! సాధారణ సమయాల్లో వివేచనాయుతమైన ప్రభుత్వం హిందూత్వ తీవ్రవాదుల వీరాలాపాలను విస్మరించి ఉండేది. అయితే 'న్యూ' ఇండియాలో ఈ అప్రధాన హిందూత్వ శక్తులే 'ప్రధాన స్రవంతి'గా భాసిల్లుతున్నాయి! విషపూరిత మతతత్వ రాజకీయాలకు వత్తాసునిస్తున్న ప్రభుత్వం, తనకు సంపూర్ణ మద్దతుదారులు అయిన సామాజిక మాధ్యమాలలో చెలరేగిపోయే సంఘ్? పరివార్? శ్రేణుల డిమాండ్లను విస్మరించలేదు. మరి ఈ సామాజిక మాధ్యమాలలో వ్యక్తమవుతున్న ఆగ్రహావేశాలు విదేశాంగ విధాన నిర్ణయాలను ప్రభావితం చేయడం ఒక అవాంఛనీయ పరిణామం. అది చాలా ప్రమాదకరమైనది. విదేశాంగ విధానానికి ప్రధాన బాధ్యులలో ఒకరైన విదేశాంగ మంత్రి స్వయంగా ఢాకా వెళ్లి బాధ్యతాయుత నాయకులు, అధికారులతో చర్చలు జరపడాన్ని పరిగణనలోకి తీసుకోవల్సిన విషయం కాదన్నట్టుగా బీజేపీ మద్దతుదారులు వ్యవహరించడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి రాజకీయ ప్రయోజనాల కోసం, మొరటు రాజకీయాలతో సంబంధంలేని ఒక క్రికెటర్?తో సహా బంగ్లాదేశీయుల పట్ల వ్యతిరేకతను రెచ్చగొట్టడం సరైన విషయమేనా రాజకీయాల నుంచి క్రీడా రంగాన్ని వేరు చేయాలి. నిజమే. ఇదొక సర్వసాధారణమైన వాదన. అయితే భారత ఉపఖండంలో క్రీడలు, మరీ ముఖ్యంగా క్రికెట్? భారతీయ 'సాఫ్ట్ పవర్' (ఒక దేశ సంస్కృతి, రాజకీయాల, విదేశాంగ విధాన ప్రభావశీలత)కు స్పష్టమైన నిదర్శనంగా ఉన్నప్పుడు రాజకీయాల నుంచి క్రీడలను వేరు చేయడం అంత సులువు కాదు. ప్రపంచ క్రికెట్? వ్యవహారాలను, బీసీసీఐని నిర్దేశిస్తున్నది-- అంతర్జాతీయ క్రికెట్ మండలి చైర్మన్‌గా ఉన్న జై షా (కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు). క్రికెట్? జగత్తులో ఇప్పుడు ఆయనే మహా శక్తిమంతమైన వ్యక్తి. ఆసియా కప్ మ్యాచ్ ముగిసిన అనంతరం పాకిస్థానీ క్రికెటర్లతో కరచాలనం చేసేందుకు భారతీయ క్రికెటర్లు నిరాకరించడమైనా, బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ కాంట్రాక్టు రద్దు చేయడమైనా భారతీయ క్రికెట్ అధిపతుల మాటే తుదిమాట అన్నది స్పష్టమయింది. క్రికెట్? ప్రపంచంలో తనకు లభించిన 'సూపం పవర్' హోదాను భారత్ దుర్వినియోగం చేస్తోందని చెప్పి తీరాలి. భారత ప్రభుత్వానికి నాయకత్వం వహిస్తున్న రాజకీయ పార్టీ అలా వ్యవహరించడం గర్హనీయం. ముస్తాఫిజుర్? రెహమాన్?ను తొలగించాలన్న నిర్ణయం, ఐపీఎల్? బాధ్యులతో సంప్రదించిన తరువాత తీసుకున్నది కాదు. రాజకీయ నాయకత్వం తమకు జారీ చేసిన ఆదేశాన్ని ఎటువంటి ఆలోచన లేకుండా

# భారత్ వైపు... జర్మనీ చూపు!



జర్మనీ ఛాన్స్?లర్? ఫ్రీడ్?రిక్? మట్స్? ఇటీవలి భారత పర్యటన విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. రెండు దేశాల మధ్య రక్షణ, ఆర్థిక, శాస్త్ర సాంకేతిక, వాతావరణ రంగాల్లోనూ... శాంతిభద్రతలు, ఇరుదేశాల మధ్య రాకపోకలపైనా కీలక ఒప్పందాలు కుదిరాయి. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల మధ్య భారత్, జర్మనీల అజెండాలు వేరైనా, పలు విషయాల్లో సహకరించుకోవడం ఇరుపక్షాలకూ ఉపయుక్తం. ఇవాళ భారతదేశం అన్ని విధాలుగా ఎదుగుతున్న శక్తి. వర్ధమాన దేశాల్లో పలుకుబడి పెంచుకుంటున్న దిల్లీ వ్యూహపరంగా దక్షిణాసియాలో ప్రాబల్యం వహిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్? సర్కారుతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నిస్తున్న ఇండియాకు పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ట్రంప్? భారత్?పై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు. వాటిలో 25 శాతాన్ని రష్యా చమురును దిగుమతి చేసుకుంటున్నందుకు వేసిన జరిమానాగా పరిగణించాలి. ఈ సుంకాలను మరింత భారీగా పెంచేస్తానంటున్న ట్రంప్?తో వాణిజ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి. అయితే దక్షిణాసియా, పశ్చిమాసియాలలో అమెరికా ఇటీవల పాకిస్థాన్?కు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం ఇండియాకు ఏమాత్రం రుచించడం లేదు. ఈ క్రమంలోనే అమెరికా మీదనో, రష్యా మీదనో పూర్తిగా ఆధారపడకుండా బహుళ దేశాలతో ఆర్థిక, రాజకీయ, వ్యూహపరమైన సంబంధాలను విస్తరించుకోవాలని భారత్? నిశ్చయించింది.

అమెరికాను నమ్మడం మంచిది కాదని...

ట్రంప్? విధానాలు అమెరికాకు మిత్రులను కూడా దూరం చేస్తున్న సంగతి చూస్తున్నాం. నాటో దేశాలు తమ బడ్జెట్లలో రక్షణ వ్యయాన్ని పెంచాలంటూ గతంలో ఒత్తిడి చేసిన ట్రంప్, రష్యాతో యుద్ధం చేస్తున్న ఉక్రెయిన్?కు ఆయుధ సరఫరాలోనూ మెలికపెట్టారు. తాజాగా గ్రీన్?లాండ్?ను కబ్జా చేస్తానంటున్నారు. నాటో సభ్యదేశమైన డెన్మార్క్? ఏలుబడిలో ఉన్న గ్రీన్?లాండ్?పై ఆయన కన్నుపడటం ఆ కూటమిలో ప్రధాన భాగస్వాములైన జర్మనీ, ఫ్రాన్స్?లకు నచ్చడం లేదు. డెన్మార్క్? బహిరంగంగానే నిరసన తెలిపింది. పశ్చిమార్ధ గోళమంతా తనదేనని అమెరికా హూంకరించడం ఐరోపాను కలవరపెడుతోంది. అందుకే నాటో, ఐరోపా సమాఖ్య(ఈయూ) దేశాల్లో అమెరికాను నమ్ముకోవడం మంచిది కాదేమోననే అంతర్మథనం మొదలైంది. ఈ క్రమంలోనే ఈయూ, నాటో కూటముల్లో ప్రధాన భాగస్వామి అయిన జర్మనీ ప్రత్యామ్నాయాలను అన్వేషిస్తోంది. పాకిస్థాన్?ను అమెరికా ముద్దుచేయడం చూసి భారత్? కూడా నమ్మకమైన ఇతర మిత్రులను దగ్గర చేసుకోవాలని నిశ్చయించింది. ఇలా ఒకేరకంగా ఆలోచిస్తున్న భారత్, జర్మనీలు సహజంగానే దగ్గరవుతున్నాయి. ఫ్రీడ్?రిక్? పర్యటనను ఈ కోణం నుంచే చూడాలి. అమెరికా, రష్యాలతో నిమిత్తం లేకుండా భారత్, జర్మనీలు దగ్గరవుతున్నాయి.

ఉగ్రవాదంపై పోరుకు ఉమ్మడి బృందం

ఫ్రీడ్?రిక్? పర్యటన సందర్భంగా కుదిరిన ఒప్పందాల్లో రక్షణ వైపు బలమైన మొగ్గు కనిపించడం గణనీయ పరిణామం. భారత్, జర్మనీలు సంయుక్తంగా సైనిక విన్యాసాలు నిర్వహించాలనీ, ఒకరి యుద్ధ నౌకలు మరొకరి రేవులకు వచ్చిపోయే సౌలభ్యం కల్పించాలనీ, విదేశాంగ, భద్రతా విధానాలపై పరస్పరం చర్చించుకుంటూ సాగాలనీ అంగీకారం కుదిరింది. జర్మన్? టెక్నాలజీ యావత్? ప్రపంచంలోనే ప్రసిద్ధి పొందింది. రక్షణ సాంకేతిక పరిజ్ఞానంలో జర్మనీ మేటి. ఉక్రెయిన్? యుద్ధంలో రష్యా దుందుడుకుతనం, ట్రంప్? చపలచిత్త ధోరణిని చూసి తన జాగ్రత్తలో తానుండాలని జర్మనీ తన ఆయుధ, సైనిక శక్తులను పెంచుకోవాలని నిశ్చయించి, ఆ దిశగా అడుగులు వేస్తోంది. ఈ అవకాశాన్ని భారత్? అందిపుచ్చుకోనుంది. జర్మనీతో భారత్? సైనిక, సాంకేతిక సహకారం పెంపొందించుకుంటే అమెరికా, రష్యాలతో సహా ఎవరికీ అభ్యంతరం ఉండనక్కర్లేదు. నిరుడు భారత్?పై జరిగిన ఉగ్రదాడిని జర్మనీ నిర్ద్వంద్వంగా ఖండించింది. ఉగ్రవాదంపై పోరుకు ఉమ్మడి కార్యబృందాన్ని నెలకొల్పాలని రెండు దేశాలు నిశ్చయించాయి. ఈయూతో భారత్? చేస్తున్న వ్యాపారంలో 25శాతం జర్మనీతోనే జరుగుతోంది. ఇండియాపై జర్మనీకి గణనీయమైన వాణిజ్య మిగులు ఉంది. జర్మనీకి ఎగుమతులు పెంచడం ద్వారా ఈ మిగులును తగ్గించుకోవాలని దిల్లీ ఆశిస్తోంది.

దీంతో పరస్పరం పెట్టుబడులు పెంచుకోవడానికి, వ్యాపార విస్తరణకు, రెండు దేశాల మధ్య సీఈవో వేదిక ఏర్పాటుకు అంగీకారం కుదిరింది. అరుదైన లోహాలు, సెమీకండక్టర్లపై ఉమ్మడి పరిశోధనలకు, కొత్త రంగాల్లో పరిశోధన అభివృద్ధికి ఇరుదేశాలు అంగీకరించాయి.

సంయుక్తంగా అభివృద్ధి ప్రాజెక్టులు

జర్మనీ మొదటి నుంచీ శాస్త్రసాంకేతిక, ఇంజినీరింగ్? నైపుణ్యానికి పేరుపొందినా, ఇటీవలి దశాబ్దాల్లో చాలా పరిశ్రమలు చైనాకూ, అమెరికాకూ తరలిపోయాయి. పూర్వవైన్నత్యాన్ని తిరిగి సాధించాలని ఆ దేశం లక్షిస్తోంది. ఈ దిశగా భారత్?తో సహకార వృద్ధికి చొరవ తీసుకుంటోంది. నేడు చైనా మిగతా ప్రపంచమంతటికీ సరకులు సరఫరా చేయగల స్థాయిలో పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించింది. ఒకప్పుడు భారత్, చైనాలు రెండూ అన్ని రంగాల్లో పాశ్చాత్య దేశాలకు దీటుగా ఎదగాలని తపించేవి. ఇప్పుడు పాశ్చాత్య దేశాలే చైనాను అధిగమించాలని తపిస్తున్నాయి. ఆ లక్ష్య సాధనకు మనదేశంలోని నిపుణ మానవ వనరులు ఉపకరిస్తాయి. జర్మనీ తదితర ఈయూ దేశాలు ఈ వాస్తవాన్ని గమనించాయి. అందుకే జర్మనీ ఇటీవలి కాలంలో ఇండియాతో శాస్త్రసాంకేతిక సహకారాన్ని పెంచుకుంది. హరిత ఇంధనాలతో రెండు దేశాలూ గణనీయ పురోగతి సాధిస్తున్నాయి. ఈ-బస్? సేవ, పునరుత్పాదక ఇంధన రంగాల్లో స్థిరంగా ముందడుగు వేస్తున్నాయి. ఆఫ్రికా, లాటిన్? అమెరికా దేశాల అభివృద్ధికి రెండు దేశాలూ అండగా నిలుస్తున్నాయి. ఇలాంటి అభివృద్ధి ప్రాజెక్టులను భారత్, ఈయూలు సంయుక్తంగా చేపట్టాలనే ఆలోచన బలం పుంజుకుంటోంది. ఇండియా నుంచి ఐరోపా వరకు నిర్మించతలపెట్టిన ఐమెక్? ప్రాజెక్టును ముందుకుతీసుకెళ్లాలని భారత్, జర్మనీలు లక్షిస్తున్నాయి. భారత పౌరులు వీసా లేకుండానే జర్మనీకి పయనించే వెసులుబాటు ఇప్పుడు ఏర్పడింది. జర్మనీలో భారతీయ విద్యార్థులకు విద్యావకాశాలు విస్తరిస్తున్నాయి. మన నిపుణులకు ఉపాధి అవకాశాలూ పెరుగుతున్నాయి. భద్రతామండలిలో భారత్?కు శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే ప్రతిపాదనను జర్మనీ బలపరుస్తోంది. ఈ విధంగా భారత్? ఏకకాలంలో అమెరికా, రష్యా, చైనా, ఐరోపా దేశాలతో తనదైన రీతిలో ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక సహకారాన్ని వృద్ధి చేసుకుంటోంది.

# కొత్త జిల్లాలు కారాదు... పాత తప్పుల శాశ్వత గుర్తులు



పరిపాలనను ప్రజలకు చేరువ చేయాలన్న నినాదంతో చేపట్టిన కొత్త జిల్లాల ఏర్పాటు అనేక అనుకోని పరిణామాలకు దారి తీసింది. జిల్లాలు పెరిగినా సేవలు సులభంగా చేరుతున్నాయా అన్న సందేహం మిగిలే ఉంది. జనాభా, భౌగోళిక సౌలభ్యం, మౌలిక వసతులను విస్మరించడం వల్ల అనేక జిల్లాలు అసంపూర్ణంగా మారి, సిబ్బంది కొరత, సమన్వయ లోపాలు పెరిగాయి. కోట్ల ప్రజాధనం ఖర్చవుతున్నా సేవల నాణ్యత మెరుగుపడడం లేదు. గత ప్రభుత్వం తీసుకున్న చర్యల వల్ల అధికార పక్షం ప్రయోజనాలు నెరవేరటం, కలెక్టర్ల సంఖ్య పెంపుదల, దిగువస్థాయి అధికారులకు తామెన్నడూ ఊహించని ప్రమోషన్లు వచ్చి అందలమెక్కడం తప్ప ప్రజా ప్రయోజనం సిద్ధించలేదని అసంఖ్యాక విమర్శలు వెల్లువెత్తాయి. చివరకు కలెక్టర్ ఆఫీసుల్లో పనులు లేక గోళ్లు గిల్లుకుంటున్నారనే జోకులు కూడా మొదలైపోయాయి.

అందుబాటులో పరిపాలన ఏది?

గత కేసీఆర్ ప్రభుత్వం "అందుబాటులో పరిపాలన" నినాదాన్ని ముందుకు తెచ్చినా, అమలులో అది శాస్త్రీయ ప్రణాళికకు బదులు స్థానిక నాయకుల స్వార్థ రాజకీయాలకు అనుగుణమైన నిర్ణయాలుగా మారింది. జిల్లా సమీకృత కార్యాలయాల నిర్మాణాలు ప్రజల సౌకర్యాన్ని విస్మరించి, ఇష్టారీతిన తమ నాయకులకు అనువైన ప్రాంతాల్లో చేపట్టడం వల్ల తీవ్ర అసౌకర్యాలు ఏర్పడ్డాయి. పట్టణాల్లో ప్రభుత్వ స్థలాలు ఉన్నప్పటికీ, నాయకుల భూముల విలువ పెంపుకోసం రవాణా సౌకర్యాలు లేని దూర ప్రాంతాల్లో నిర్మాణాలు జరగడం ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోంది. కోట్ల ప్రజాధనం వెచ్చించినా సిబ్బంది నియామకాలు లేక కార్యాలయాలు నిర్వీర్యమయ్యాయి. సేవల కోసం ప్రజలు, విధుల కోసం ఉద్యోగులు ప్రతిరోజూ ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వచ్చి ఆర్థిక భారం పెరిగింది. పరిపాలన చేరువ కావాల్సిన చోట, అది దూరం, ఖర్చు, నిరాశగా మారింది.

పేరుకు మాత్రమే కొత్త జిల్లాలు

తెలంగాణలో నూతన జిల్లాల ఏర్పాటులో జరిగిన గత తప్పులను సరిదిద్దే అవకాశం, అవసరం రెండూ ఉన్నాయి. 'పునర్విభజన' ద్వారా జిల్లాల నిర్మాణాన్ని శాస్త్రీయంగా, ప్రజాహితాన్ని కేంద్రంగా పెట్టుకుని పునఃపరిశీలించి క్రమబద్ధీకరించాలి. అసెంబ్లీ, లోక్?సభ నియోజకవర్గాలు, జిల్లా పరిపాలన మధ్య సమన్వయం తీసుకురావాలి. ప్రజలకు నిజంగా ఉపయోగపడే పాలననే లక్ష్యంగా నిర్ణయాలు తీసుకోకపోతే, 'కొత్త జిల్లాలు' అనే పేరు మాత్రమే మిగిలి, అవి పాత తప్పుల శాశ్వత గుర్తులుగా నిలిచిపోతాయి.

జిల్లాల పునర్విభజన.. రాజకీయ ప్రయోగమేనా?

ప్రజలకు పాలన సులభంగా, సమర్థవంతంగా అందించడమే రాష్ట్ర పరిపాలన లక్ష్యం. అందుబాటులో పాలన అంటే ఆదేశాలు కాదు, సేవలు సులభంగా లభించే, సమస్యలు వేగంగా పరిష్కరించే, ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ. ఇందుకు భౌగోళిక సౌకర్యం, కార్యాలయాల సమగ్రత, సిబ్బంది లభ్యత, సమాచార ప్రవాహం, ప్రజాభిప్రాయం కీలకం. అప్పుడు అవినీతి తగ్గి, సేవల నాణ్యత పెరిగి, అభివృద్ధి సమతుల్యంగా చేరుతుంది. ఇదే ప్రజాస్వామ్యానికి మూలస్తంభం. పేదరికం, నిరుద్యోగం, విద్య, ఆరోగ్య అసమానతలు వంటి మౌలిక సమస్యలకు నినాదాలు కాదు, వాస్తవాలు, గణాంకాలు, కారణ ఫలిత విశ్లేషణే పరిష్కారం చూపాలి.

గత ప్రభుత్వం సృష్టించిన గందరగోళం..

శాస్త్రీయ ప్రణాళిక, సమన్వయం, నిరంతర పరిశీలన లేకుండా చేపట్టిన పాలన ప్రజల ఆశలను నిరాశగా మారుస్తోంది. సమాజ సమస్యలకు తాత్కాలిక రాజకీయ లాభాల ఆధారంగా తీసుకునే నిర్ణయాలు పరిష్కారాలు ఇవ్వక, కొత్త గందరగోళాలనే సృష్టిస్తున్నాయి. పరిపాలనను చేరువ చేయాలన్న నినాదంతో శాస్త్రీయ అధ్యయనం లేకుండా చేపట్టిన కొత్త జిల్లాల ఏర్పాటు అనేక అనుకోని పరిణామాలకు దారి తీసింది. జిల్లాలు పెరిగినా సేవలు సులభంగా చేరుతున్నాయా అన్న సందేహం మిగిలే ఉంది. జనాభా, భౌగోళిక సౌలభ్యం, మౌలిక వసతులను విస్మరించడం వల్ల అనేక జిల్లాలు అసంపూర్ణంగా మారి, సిబ్బంది కొరత, సమన్వయ లోపాలు పెరిగాయి. కోట్ల ప్రజాధనం ఖర్చవుతున్నా సేవల నాణ్యత మెరుగుపడడం లేదు.

నియోజకవర్గాలకు'విభజన' శాపం..

కొత్త జిల్లాల ఏర్పాటులో అసెంబ్లీ, లోక్?సభ నియోజకవర్గాల సరిహద్దులు కేవలం పరిపాలనా అంశం కాదు. ఇది ప్రజాస్వామ్య ప్రతినిధిత్వాన్ని ప్రభావితం చేసే కీలక ప్రక్రియ. జనాభా సమతుల్యత, భౌగోళిక సౌలభ్యం, పరిపాలనా సమగ్రత, ప్రజాభిప్రాయం ఆధారంగా శాస్త్రీయంగా జరగాల్సి ఉంది. నియోజకవర్గాల పరిధులను విస్మరించడం వల్ల ఒకే నియోజకవర్గం అనేక జిల్లాలుగా చీలి, ప్రజలు సమస్యల పరిష్కారానికి ఎక్కడికి వెళ్లాలో తెలియక ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధి నిధులు, సంక్షేమ అమలు, అధికారుల సమన్వయం గందరగోళమై, ప్రజాప్రతినిధుల బాధ్యత స్పష్టత కోల్పోయింది. జిల్లా పరిపాలన, నియోజకవర్గాల మధ్య సమన్వయ లోపం పనుల ఆలస్యానికి దారి తీస్తోంది. శాస్త్రీయ అధ్యయనం లేని ఈ విభజనలు అభివృద్ధిని అసమానంగా మార్చి, కొత్త జిల్లాలను సౌలభ్యంగా కాక భారంగా మారుస్తున్నాయన్న నిజం స్పష్టమవుతోంది.

పాలన కోసం కొత్త పరిష్కారాలు..

ప్రజలకు పాలనను చేరువ చేయాలన్న లక్ష్యంతో కొత్త జిల్లాల ఏర్పాటు ఆలోచన సరైనదే. అయితే దాని అమలు శాస్త్రీయ ప్రణాళిక లేకుండా జరగడంతో నేటికీ పాలనా గందరగోళం కొనసాగుతోంది. భౌగోళిక అనుకూలత, పరిపాలనా సామర్థ్యం, ప్రజల జీవన వాస్తవాలను విస్మరించి అప్పటి రాజకీయ అవసరాలకే ప్రాధాన్యం ఇచ్చిన ఫలితంగా, అభివృద్ధి పేరుతోనే ప్రజలు అసౌకర్యాలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజాహితాన్ని కేంద్రంగా పెట్టుకుని జిల్లాల వ్యవస్థను సమగ్ర సమీక్షతో 'పునర్విభజన' చేసి కుదించి, క్రమబద్ధీకరించి, అవసరమైతే నూతన జిల్లాలు ఏర్పాటు చేసే బాధ్యత ఉంది. రాజకీయ కోణాన్ని పక్కనబెట్టి, దీర్ఘకాలిక ప్రజాహితం, వాస్తవ అవసరాలు, శాస్త్రీయ మదింపు ఆధారంగా కొత్త జిల్లాలపై పునఃపరిశీలన తప్పనిసరి.

# చంద్రబాబు మాటలు విన్నప్పుడల్లా కొలంబస్ గుర్తుకువస్తాడు.

15వ శతాబ్దంలో స్పానిష్ రాజుల పనుపున 'కొత్త భూభాగాలను కనుగొన్న ఇటాలియన్?నావికుడు కొలంబస్ మాత్రమే కాదు. ప్రపంచంలోని 85 శాతాన్ని 500 ఏండ్లపాటు వలసలుగా పాలించి, వాటిని ఎంతగానో అభివృద్ధి చేసిన 'యూరోపియన్? రాజ్యాలూ గుర్తుకువస్తాయి. అంతేకాదు. వారు ప్రపంచ ప్రజలకు తమ మతాన్ని, భాషలను, సంస్కృతిని, జీవన విధానాలను 'నేర్పి, శ్వేతజాతి దురహంకారాన్ని కూడా పరిచయం చేసి, 'నాగరికులుగా మార్చటం కూడా గుర్తుకువస్తుంది. ఇది రాయటం ప్రత్యేకంగా చంద్రబాబును విమర్శించేందుకు కాదు. తమను తాము అధికులమని, నాగరికులమని, తమకు సంబంధించిన అంశాలు, లక్షణాలు అన్నీ గొప్పవని భావించేవారు ఇతరులను చిన్నచూపు చూడటం, దురహంకారంతో మాట్లాడటం మొదటి నుంచి ఉన్నదే. అయితే ఈ చరిత్ర, క్రిస్టఫర్ కొలంబస్?తో ఆరంభించి చూడటానికి కారణాలున్నాయి. అప్పటి నుంచి మొదలుకొని దాదాపు ప్రపంచమంతా మానవజాతి చరిత్రలోనే మొదటిసారిగా 'వలసవాదం' అనే కొత్తదశలోకి ప్రవేశించింది. అది రెండు పార్శ్వాలుగా పనిచేసింది. వలసలతో భూభాగాలను ఆక్రమించి అక్కడి సహజ వనరులను, మానవ వనరులను, మార్కెట్లను దోచుకొని రాజకీయంగా నియంత్రించే మెటీరియల్? పార్శ్వం ఒకటి. అక్కడి ప్రజల మతాలు, భాషలు, సంస్కృతులు, జీవన విధానాలు, భావజాలాలను హీనమైనవంటూ కొట్టివేసి, కించపరచి, తమ వాటిని నేర్పటం, బలవంతంగా రుద్దటం ద్వారా ఆ ప్రజలను తమకు తాము కాకుండా చేయటం, వలస పాలకుల మూసలోకి మార్చే సాంస్కృతిక పార్శ్వం రెండవది. ఈ రెండు పార్శ్వాలలో కనిపించే ఫిలసాఫికల్? సూత్రం ఒకటే. మేము అభివృద్ధి చెందాము. అభివృద్ధికి తగిన సాధనాలు మా వద్ద ఉన్నాయి.. ఆ కారణంగా మాకు సహజమైన రీతిలో కొన్ని హక్కులు, అధికారాలు లభిస్తాయి. ఇతరులు వెనుకబడిన వారు. వారిని దోపిడీ చేయడం మాకు సహజమైన రీతిలో లభించే హక్కు, అధికారం. అక్కడ దోపిడీ కోసం వనరులను వెలికితీయటం, అవసరమైన నిర్మాణాలు చేపట్టటం, తమ ఉత్పత్తులకు మార్కెట్లు తయారు చేయటం, మనుషులను మాకు ఉపయోగపడేటట్లు మార్చటం వల్ల ఆ వలస దేశాలు 'అంతకుముందు కన్నా అభివృద్ధి చెందుతాయి.' కనుక 'మా వల్లనే మీరు అభివృద్ధి చెందారు సుమా' అని థియరీలు రాస్తారు. అక్కడి ప్రజలకు వివరించి నమ్మించజూస్తారు. ఇదంతా మొదటి పార్శ్వంలో ఇమిడి ఉన్న సూత్రం. ఇది 500 సంవత్సరాల వలస పాలనాచరిత్ర పొడవునా, అన్ని వలస రాజ్యాలు, అన్ని వలస దేశాలలో పాటించిన సూత్రమే. ఇదే సూత్రానికి, వలస సంప్రదాయానికి ఒక వర్తమాన వారసుడు చంద్రబాబు. ఆయనది అంతర్గత వలససూత్రం. రెండవ పార్శ్వానికి వస్తే ఇదే సూత్రీకరణను వలసవాదులు వర్తింపజేశారు. మీ మతాలలో అన్నీ లోపాలే ఉన్నాయి. మా మతం అన్ని విధాలా ఉత్కృష్టమైనది. మీవి మొరటుభాషలు, మావి నాగరికమైనవి కావటమే కాదు. ఇవి నేర్చుకుంటేనే మీకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి.. మా భాష మాట్లాడితే సమాజంలో గౌరవం ఉంటుంది. మా భాషలలో గొప్ప సాహిత్యం ఉంది. తత్వశాస్త్రాలు ఉన్నాయి. ఇవి నేర్చుకుంటే ఉన్నత విద్యావకాశాలు, మా దేశాలలో విద్యా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. వస్త్రధారణ, ఆహార విహారాలు, నలుగురిలో నడుచుకునే తీరు వంటివి కూడా మావే మెరుగైనవి.. అందువల్ల వాటిని అనుసరించండి.. మా నుంచి నేర్చుకోండి.. లేనట్టయితే మిమ్ములను హేళన చేస్తాము.. అవమానాలకు గురి చేస్తాం అనే రీతిలో వ్యవహరిస్తారు. ఈ విధమైన రెండవ పార్శ్వం కూడా వలస పాలకుల నుంచి వలస దేశాలు అన్నిటా కనిపించింది. ఇందులో అతిశయోక్తి ఎంతమాత్రం లేదు. అన్నీ చరిత్రలో నమోదైనవే. చంద్రబాబు ఈ విధమైన వలస సంప్రదాయానికి కూడా ఒక వర్తమాన వారసుడు. గమనించవలసిందేమంటే, యూరోపియన్? వలస పాలకులు తాము అనుసరించిన ఈ రెండు పార్శ్వాల గురించి ఎంత మాత్రం దాపరికం లేకుండా మాట్లాడారు, పుస్తకాలు రాశారు, చట్టాలను సైతం చేశారు. ఇటలీ, స్పెయిన్?, పోర్చుగల్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఫ్రాన్స్? ఎవరూ ఇందుకు మినహాయింపు కారు. కొలంబస్? కాలంలో మొట్టమొదటి వలసగా మారిన కరీబియన్? దీవుల నుంచి మొదలుకొని ఉత్తర, దక్షిణ అమెరికాలు, ఆఫ్రికా, ఆసియా, తూర్పు ఆసియా వరకు ఇదే కనిపిస్తుంది. అన్ని చోట్లా దోచుకోవటం మిమ్మల్ని అభివృద్ధి చేశామనటం, అందరి మతాలు, భాషలు, సంస్కృతులను దెబ్బతీసి కించపర్చటం, మిమ్ములను నాగరికులు చేశామనటం.. ఈ రెండు విధాలైన వలసవాద, సామ్రాజ్యవాద సంప్రదాయాలకు వారసుడు చంద్రబాబు. తనతోపాటు అదే విధంగా మాట్లాడే మరికొందరి గుంపు. అదే భావజాలాన్ని తమ ప్రాంతపు సామాన్య ప్రజలలోకి కూడా కొంతవరకు ఎక్కించగలిగారు.బయటి పాలకులు 500 ఏండ్లలో ఇంతకన్నా తీవ్రమైన దుర్మార్గాలకు కూడా తలపడ్డారు. ఎన్నోచోట్ల, ముఖ్యంగా చిన్న సమాజాలలో, వారి స్వంత స్థానిక భాషలు అన్నవే లేకుండా చేశారు. ఆ భాషలలో విద్యాబోధనలు ఆపటం, ఇతరత్రా కమ్యూనికేషన్? సదుపాయాలు, ప్రచురణలు లేకుండా చేయటం, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు నిలిపివేయటంతో కొత్త తరాలు వచ్చే కొద్దీ ప్రజల సొంత భాషలు, సంస్కృతులు లేకుండాపోయాయి. ఈ ప్రభావం ఎంత తీవ్రంగా పని చేసిందో తెలుసుకోవాలంటే ఆఫ్రికాను ఉదాహరణగా తీసుకోవాలి. ఆ సువిశాల ఖండంలో వేలాది తెగలు, భాషలు ఉండేవి. వలస కాలంలో తెగలు కొనసాగినా భాషలు మాయమవుతుండటంతో భాషా వలసవాదానికి వ్యతిరేకంగా మేధావులు, రచయితలు ఉద్యమాలు చేశారు. దానిని ఆఫ్రికన్? సంస్కృతులు, స్వాతంత్ర్యాల పరిరక్షణలో భాగంగా మార్చారు. తెలంగాణ భాషా సంస్కృతుల విషయంలో చంద్రబాబు వంశస్తులైన కోస్తా వలస పాలకులు అనుసరిస్తూ పోయింది కూడా ఈ విధమైన అంతర్జాతీయ వలస పాలనా సంప్రదాయాన్నో, ఆధిపత్య ధోరణినే. కనుక, తెలంగాణను, హైదారాబాద్?ను అభివృద్ధి చేసింది

# ఇది కదా మైండ్ బోయింగ్ ఆఫర్ అంటే.. రూ. 8 లక్షల కారు కొంటే.. లైఫ్‌టైం బ్యాటరీ ఫ్రీ..!




దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. కస్టమర్లను ఆకర్షించేందుకు ప్రముఖ కంపెనీలు ఆకర్షణీయమైన ఆఫర్లను అందుబాటులోకి తెస్తోంది. టాటా కంపెనీ ఆ మేరకు త్వరలోనే ఓ ఆఫర్ తెస్తోంది. మరి ఆ వివరాలు ఏంటో ఇప్పుడు ఈ స్టోరీలో తెలుసుకుందామా.. ఓ సారి మీరూ లుక్కేయండి మరి.

దేశంలో ఎలక్ట్రిక్ ఫోర్-వీలర్ విభాగం గణనీయమైన వృద్ధిని సాధిస్తోంది. పెట్రోల్ కార్లతో పోలిస్తే నెలవారీ పొదుపుతో పాటు, ఎలక్ట్రిక్ వాహనాల వైపు ప్రజలు ఎక్కువగా మొగ్గ చూపుతున్నారు. జీవిత బ్యాటరీ జీవితకాలం వస్తుందా.? అనే సందేహాలను తీరుస్తూ.. ప్రముఖ కంపెనీలు వివిధ రకాల ఆఫర్లను అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ఒక ఎలక్ట్రిక్ కారు ధరలో బ్యాటరీ ధర దాదాపు 60 శాతం ఉంటుంది. సాధారణంగా ఎలక్ట్రిక్ కార్ బ్యాటరీలు ఎనిమిది నుంచి పది సంవత్సరాలు లేదా రెండు లక్షల కిలోమీటర్ల వరకు పనిచేస్తాయి. ఆ తర్వాత కాలక్రమేణా వాటి పరిధి తగ్గుతుంది.

లైఫ్ టైమ్ వారంటీ అంటే సాధారణంగా దేశంలో 15 సంవత్సరాలు ఉంటుంది. మొదటి యజమానికి అపరిమిత కిలోమీటర్ల వరకు కవరేజీని అందిస్తుంది. టాటా మోటార్స్ జీవం, నెక్సాన్ జీవం మోడళ్లు త్వరలో జీవితకాల బ్యాటరీ వారంటీని అందించనున్నాయి. టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్ లిమిటెడ్ 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో 22 శాతం వృద్ధి సాధించింది. మూడవ త్రైమాసికంలో(అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు), కంపెనీ మొత్తం 1,71,013 వాహనాలను విక్రయించింది. గతేడాది ఇదే సమయంలో 1,39,829 యూనిట్లను విక్రయించింది. గతంతో పోలిస్తే ఇది 22 శాతం వృద్ధి. ఎలక్ట్రిక్ వాహనాల పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆసక్తి నేపథ్యంలో కంపెనీలు ఈ మేరకు పలు ఆఫర్లను అందుబాటులోకి తెస్తున్నాయి.

# రాయలసీమకు జరుగుతున్న ద్రోహానికి నిరసనగా జరుగు ప్రాంతీయ సదస్సు జయప్రదం చేయండి

### వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి ఆంజనేయులు



కడప : రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో మొదటి వరుసలో రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల మెట్టప్రాంతాలు ఉన్న విషయం నగ్నసత్యం ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం పోరాటలో భాగంగా జనవరి 24వ తేదీ కడప పాత రిమ్స్ లోని బీసీ భవన్ లో జరుగు ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని కడప నగరంలోని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కార్యాలయంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక జిల్లా కార్యదర్శి ఆంజనేయులు మాట్లాడుతూ ఇప్పటివరకు రాష్ట్ర పాలకులలో అత్యధికులు రాయలసీమవాసులే. రాష్ట్రం రెండు ముక్కలయిన నాటి నుండి నేటి వరకు కొనసాగుతున్న ముఖ్యమంత్రులూ రాయలసీమ వాసులే అయినా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని అన్నారు.విభజన హామీలు అమలుకునోచుకోలేదు.వీటి గురించి అడిగేనాథుడే లేడన్నారు.ముఖ్యమంత్రి మొదలు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అమరావతి, పోలవరం, గోదావరి - పెన్నా అను సందానాన్ని గురించి చర్చలే చర్చలు. వారం వారం సమీక్షలపై సమీక్షలే తప్ప ఏనాడు 30-40 సంవత్సరాలకు పూర్వం ప్రారంభమయి పూర్తిగాని గాలేరు - నగరి, వెలిగొండ, హంద్రీ - నీవా, ఎస్ఆర్బిసి, హైలెవెల్ లిఫ్ట్ కాలువలు, ప్రాజెక్టులు పూర్తిచేసి రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం మెట్టప్రాంతాలకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవడంలో విఫలం అయ్యారని మండిపడ్డారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్, ఎత్తిపోతల పథకం వంటి కీలక నీటి ప్రాజెక్టులను ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తూ రాయలసీమను ఎండబెడుతున్న ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. అసంపూర్తిగా ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన పాలకులు, నేడు వాటిని పూర్తిగా మరిచిపోయారు. రైతుల ఆశలు, యువత భవిష్యత్తు నీటిలో కలిసిపోతున్నా ప్రభుత్వం మౌనం వహిచడం అన్యాయం అన్నారు. అదేవిధంగా కడప ఉక్కు పరిశ్రమను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కడపబెంగళూరు ఎక్స్‌ప్రెస్‌వేను అమరావతి వరకు పొడిగించాలన్న న్యాయమైన డిమాండ్‌ను కూడా నిర్లక్ష్యం చేస్తూ, రాయలసీమ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి దారుణం అయిన పరిస్థితులకు వ్యతిరేకంగా, వెనుకబడిన ప్రాంతాల హక్కుల సాధన కోసం నిర్వహించనున్న ప్రాంతీయ సదస్సుకు అన్ని రాజకీయా పార్టీ పెద్దలు,మాజి ఐ ఏ ఎస్ అధికారులు వ్యక్తులుగా వస్తున్నారు. కావున ప్రజలు, యువత, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్తార్, విద్యార్థి సంఘాల నాయకులు సుబ్బారాయుడు, శంకర్ జయవర్ధన్, గోపి,నాగేంద్ర, రాజేంద్ర పాల్గొన్నారు.

# విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలి.

**కార్పొరేట్ సంస్థల కట్టబెట్టడానికి సామాన్యులకు విద్యను దూరం చేస్తే ఊరుకునేది లేదు.**

**విద్య అన్ని సామాజిక వర్గానికి సమానంగా అందాలి.**

**ఈనెల 27న తలపెట్టిన సభను విజయవంతం చేయాలి.**

**బహుజన ప్రజా శక్తి జిల్లా ఇన్చార్జి ఇటిక్యాల రాణి.**

**నాగర్ కర్నూల్ డిపో ఐవీ. యాదయ్య**






నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 20:** చేతుల మీదుగా కడపత్రం విడుదల చేయడం జరిగిందివిద్య హక్కు చట్టాన్ని అమలు చేయాలని,కార్పొరేట్ విద్యాసంస్థలకు కట్టబెట్టడానికి సామాన్యులకు విద్యకు దూరం చేస్తే ఊరుకునేది లేదని బహుజన ప్రజా శక్తి నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి ఇటిక్యాల రాని అన్నారు.మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో ఈనెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహించే సభకు సంబంధించిన గోడపత్రికను బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ ఆదేశాల మేరకు విడుదల చేశారు.ఈ సందర్భంగా బహుజన స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్న రాజ్యాంగ పలాలు సామాన్యులకు అందడం లేదని అందులో ప్రధానమైనది విద్య హక్కు చట్టం అమలు చేయకపోవడం సిగ్గుచేటని ఆమె విమర్శించారు.ప్రతి భారతీయుడు కి 6 సంవత్సరాల నుండి 14 సంవత్సరాల లేపు వరకు గల వారికి ఉచిత విద్యను అందించాలని, ప్రైవేటు పాఠశాల,కళాశాలలో 25% పేదలకు ఉచితంగా విద్యను అందించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రైవేటు కళాశాల పాఠశాలల్లో అడ్మిషన్,ఫీజుల పేరుతో అధికంగా వసూలు చేసి సామాన్యుడికి విద్యకు దూరం చేస్తున్నారని అది చట్టరి నేరమని కచ్చితంగా విద్య హక్కు అమలు చేసి ప్రతి పేదవారికి ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీ నిరుపేదలైన అగ్రకులాలు కూడా ఉచితంగా విద్య అందాలని ఆమె డిమాండ్ చేశారు.విద్య ఉన్నచోటే చైతన్యం ఉంటుందని చైతన్యం ఉన్నచోటే బహుజన ప్రజా శక్తి పుడుతుందని ఆమె అన్నారు.మన బిడ్డల కోసం విద్యాహక్కు చట్టం అమలు పరుచుకోవడం కొరకు ప్రతి ఒక్కరు నాగర్ కర్నూల్ జిల్లా నలుమూలల నుండి ఈ నెల 27న తలపెట్టిన విద్యా హక్కు చట్టం అమలు కొరకై హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర నిర్వహిస్తున్న సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి బహుజన ప్రజా శక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ హాజరవుతున్నారని ఆమె తెలిపారు.79 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో నేటికీ విద్యకు నోచుకోని ఎంతోమంది ఉన్నారని, విద్యా హక్కును సాధించుకోవడం మన హక్కు అది సామాజిక బాధ్యత అనుకొని జిల్లాలో ఉన్న ఎస్సీ,ఎస్టీ బీసీ మైనార్టీ నిరుపేదలైన అగ్రవర్ణాలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గూట విజయ్ మాదిగ. మంతటి గోపి మాదిగ, దశరథం. రఘు.కొల్లాపూర్ ఇన్చార్జి పానుగంటి పర్వతాలు,కో ఇన్చార్జ్ సింగర్ జ్యోతి నాగర్ కర్నూల్ ఇన్చార్జి పాదాల రాములు,పెద్దకొత్తపల్లి మండల అధ్యక్షులు తన్నీరు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# సున్నా వడ్డీ‘ రాయితీని తక్షణమే కౌలురైతుల ఖాతాలో జమ చేయాలి:

### ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి డిమాండ్.......



కడప : రాష్ట్రంలోని చిన్న, సన్నకారు మరియు కౌలురైతులు తీసుకున్న లక్ష రూపాయల లోపు పంట రుణాలకు సంబంధించిన వడ్డీ రాయితీని కూటమి ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై. వి. సుదర్శన్ రెడ్డి నేడోక ప్రకటనలో డిమాండ్ చేశారు. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఒక్క పైసా కూడా వడ్డీ రాయితీ కింద రైతుల ఖాతాల్లో జమ చేయలేదని వారు ధ్వజమెత్తారు. కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సి) ఉన్న వారికి ఇప్పటికే అరకొరగా రుణాలు అందాయని, ఆ తీసుకున్న రుణాలపై కూడా వడ్డీ రాయితీ రాకపోవడంతో కౌలురైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా వ్యవసాయ రుణాలపై బ్యాంకులు 9శాతం వడ్డీ వసూలు చేస్తాయి. కేంద్ర ప్రభుత్వ రాయితీలు ( ఐఎస్ఎస్, పిఆర్ఐ) పోగా, మిగిలిన 4% వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. నిబంధనల ప్రకారం ఏడాది లోపు రుణం తిరిగి చెల్లించిన రైతులకు ఈ 4% మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఖాతాల్లో జమ చేయాలి. అప్పుడే రైతుకు అది ‘సున్నా వడ్డీ‘ అవుతుంది. కానీ, ప్రభుత్వం ఈ నిధులను విడుదల చేయకపోవడంతో, బ్యాంకులు రైతుల నుంచి ముక్కుపిండి వడ్డీ వసూలు చేస్తున్నాయని, దీనివల్ల కౌలురైతులు కుంగిపోతున్నారన్నారు. గత రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. మార్కెట్‌లో పంటలకు సరైన ధర లేక పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు. దీనికి తోడు ఉచిత పంటల బీమా పథకం అమలులో లేకపోవడం కౌలురైతుల నడ్డి విరిచింది. కనీసం వడ్డీ రాయితీ అయినా సకాలంలో వస్తుందని ఆశించిన రైతులకు నిరాశే ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2024-25 ఖరీఫ్ సీజన్ నుండి పెండింగ్‌లో ఉన్న వడ్డీ రాయితీని తక్షణమే విడుదల చేయాలని, లక్ష రూపాయల లోపు పంట రుణాలు తీసుకున్న ప్రతి కౌలురైతు ఖాతాలో రాయితీ సొమ్ము జమ చేయాలని, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిబంధనల ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు షూరిటీ లేని పంట రుణాలు బ్యాంకుల ద్వారా సరళంగా అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వడ్డీ రాయితీ నిధులు విడుదల చేయకపోతే, కౌలురైతుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని వై.వి. సుదర్శన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## పెనగలూరు ఎ పి మోడల్ స్కూల్

# ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

### ఆర్ యస్ యు ప్రధాన కార్యదర్శి ప్రశాంత్




కడప : పెనగలూరు మండలం ఎ పి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బంధువులు స్థానిక బాలికల హాస్టల్ లోకి అర్థ రాత్రి ప్రవేశించి మానసికంగా ఇబ్బంది పడుతున్న బాలికతో అసభ్యంగా ప్రవర్తించి కొట్టిన విషయం లో విచారణ పూర్తి అయ్యి రెండు నెలలు గడుస్తున్న సదరు ప్రిన్సిపాల్ పైన చర్యలు తీసుకోవడం లేదని, వెంటనే ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నాడు కడప లో పాఠశాల ఆర్ జె డి ఆఫీస్ లో ఏ.డి విజయకుమార్ ని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండంనాటి ప్రశాంత్ మాటాడుతూ బాలిక ను హింసించిన విషయం లో జి సి డి ఓ, డి ఇ ఓ మరియు మదనపల్లి డిప్యూటీ డి ఇ ఓ లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు సార్లు విచారణ చేసి సదరు ప్రిన్సిపాల్ పై ఆర్టికల్ ఆఫ్ చార్జెస్ ఫ్రేమ్ చేసి రెండు నెలలు కావస్తున్న ఇంత వరకు ఆమె మీద చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందని వారు తెలిపారు.బాలికలతో అసభ్యంగా ప్రవర్తించిన వారి కుటుంబ సభ్యులపై గర్ల్ చైల్డ్ వెల్ఫేర్ యాక్ట్ కింద కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేసారు.సదరు ప్రిన్సిపాల్ కుటుంబ సభ్యులు 24 గంటలు స్కూల్, హాస్టల్ లోనే తిష్ట వేసి విద్యార్థులను తిట్టడం, అరవడం,కొట్టడం చేస్తూ పెత్తనం చెలయిస్తున్న విద్యా శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వున్నారని వారు తెలియాచేశారు.ప్రిన్సిపాల్ మీద చర్యలు తీసుకొని విద్యార్థులను, పాఠశాల ను వారి కుటుంబం సభ్యులు హింస నుండి విముక్తి కలిపించాలని ఏ.డి గారిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య. స్థానిక నాయకులు పాల్గొన్నారు..

# సఖి సురక్ష కార్యక్రమాలను మెప్మా సభ్యులు సద్వినియోగపరచుకోవాలి

### ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సురేష్ బాబు

పులివెందుల : నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ సహకారంతో నిర్వహించు సఖి సురక్ష కార్యక్రమాలను మెప్మా సభ్యులు సద్వినియోగపరచుకోవాలని పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెప్మా లో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి 21.01.2026 వ తేదీన పులివెందుల పురపాలక సంఘ పరిధిలోని“నగరిగుట్ట అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్“, “భాకరాపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్“మరియు సంఘము కార్యాలయము నందు మహిళల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా“సఖి సురక్ష“ కార్యక్రమాన్ని నిర్వహిండం జరుగుతుందని, మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించు ఈ కార్యక్రమంలో మహిళలకు ఉచితముగా 3 రకముల ఆరోగ్య స్క్రీనింగ్ పరీక్షలు మరియు 16 రకముల ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడతాయని కావున ఈ సఖి సురక్ష పథకం ద్వారా 25 సం. పై బడిన మహిళలకు వైద్య పరీక్షలు,ఆధునిక యంత్ర సామగ్రితో,ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సిఫార్సులు మరియు సేవలు, ప్రభుత్వ-ప్రైవేటు ఆసుపత్రులతో అనుసందానం చేస్తారని,దీర్ఘకాలిక వ్యాధులు రక్త పోటు,మధుమేహం, థైరాడ్, కొలెస్ట్రాల్,గుండె జబ్బుల పరీక్షలు చేస్తారని. పోషకాహార లోపాలు (రక్త హీనత, విటమిన్ లోపం, ప్రోటీన్ లోపం, మహిళల ప్రత్యేక క్యాన్సర్లు (రొమ్ము, గర్భాశయం,నోటి క్యాన్సర్ ముందస్తు గుర్తింపు) మానసిక ఆరోగ్యం(డిప్రెషన్, ఆందోళన,ఒత్తిడి,కౌన్సిలింగ్ అవసరాలు) ల గురించి తెలియజేయడం జరుగుతుందని అలాగే ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రత్యేక ఆరోగ్య కార్డు,5 లక్షల వరకు ఆరోగ్య భీమ కవరేజ్,రిఫరల్ సౌకర్యం అవసరమైనప్పుడు ఆసుపత్రులకు సిఫార్సులు, టెలీ కన్సల్టేషన్ సేవలు - ఏడాదికి కనీసం 4 సార్లు సదుపాయం కల్పిస్తారని తెలియజేశారు.

# జ్ఞాన సరస్వతి దేవాలయంలో వైభవంగా గోవృషభ కళ్యాణం...

### అమ్మవారికి అభిషేకాలు, నవగ్రహ హోమం, పల్లకి సేవ...






నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 20:** శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండవ రోజు మంగళవారం నాడు దేవాలయంలో గోవు,వృషభ కళ్యాణం వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకులు పి.నవీన్ కుమార్ వేద అర్చకులు,ప్రవీణా చార్యులు, గోపాలా చార్యులు నాగర్ కర్నూల్ పట్టణానికి చెందిన మిడిదొడ్డి పాండురంగయ్య, వరలక్ష్మి దంపతులచే గోవృషభ కళ్యాణాన్ని వేదమంత్ర చరణాల మధ్యనిర్వహించారు. సర్వ దేవత రూపం గోవు అని, గోవృషభ కళ్యాణం చేయడంతో పాడిపంటలు, భోగభాగ్యాలు, అష్టాఐశ్వర్యాలు,సర్వ కార్యసిద్ధి ప్రాప్తి లభిస్తుందని అన్నారు. కళ్యాణంలోపాల్గొన్న, చూచిన విశేష పుణ్య ఫలితం భక్తులకు దక్కుతుందని అన్నారు.తెల్లవారుజామున అమ్మవారికి విశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు.గణపతి పూజ,నవగ్రహ పూజలతో పాటు ప్రత్యేకంగా నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. జన్మనిత్యా,గోచారరీత్యా గ్రహాలు శాంతించి విశేష ఫలితం పొందుటకు నవగ్రహ హోమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.జ్ఞానసరస్వతి పారాయణ కమిటీ సభ్యులచే లలితా సహస్ర పారాయణ పఠనం,మణిద్వీప వర్ణన, లింగాష్టకం భక్తులు సామూహికంగా పఠనం చేశారు.ఆలయ ఆవరణలో అమ్మవారికి పల్లకి సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదం సామూహికంగా పంపిణీ చేశారు.శ్రీశైలం వెళ్తున్న శివదీక్ష స్వాములకు ప్రత్యేకంగా అన్న ప్రసాదాన్ని పంపిణీ చేశారు.బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3వ రోజు బుధవారం నాడు గాయత్రి హోమం,వివిధ పాఠశాలల విద్యార్థులచే అమ్మవారికి సామూహిక అభిషేకాలు,చిన్నారులకు అక్షరాభ్యాసం,అన్నప్రాస కార్యక్రమాలు ఉన్నాయని అన్నారు.ఈకార్యక్రమంలో దేవాలయ ప్రధానకార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య,కమిటీ సభ్యులు దొడ్ల ఇందుమతి, బాలస్వామి,మిడిదొడ్డి శివశంకర్,లగిశెట్టి వరలక్ష్మి,సోమశిల శారదమ్మ,రవికుమార్, భూపాల్ రెడ్డి,అలంపల్లి శివకుమార్,జటప్రోలు నవీన్ కుమార్,వివిధ ప్రాంతాల నుండి వచ్చినా భక్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో అనాథ విద్యార్థులకు బాలవికాస భరోసా...




నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 20:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో తల్లి-తండ్రి లేని అనాథ విద్యార్థులకు బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ అండగా నిలిచింది. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని మున్నూరు ఫంక్షన్ హాల్‌లో బాలవికాస ఆధ్వర్యంలో అనాథ విద్యార్థులకు సామూహిక పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ బిజినపల్లి మండలాలకు చెందిన 19 మంది అనాథ విద్యార్థులు ఒకే వేదికపై కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా దాదాపు 600 మంది మహిళలు స్వచ్ఛందంగా కార్యక్రమానికి హాజరై తమకు తోచిన విరాళాలు అందజేస్తూ తల్లిదండ్రులు లేని పిల్లలకు మేమున్నామంటూ భరోసా కల్పించారు. విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ, ఒకటి నుంచి డిగ్రీ వరకు చదువుతున్న అనాథ విద్యార్థుల కోసం మొత్తం రూ.3 లక్షల 50 వేల విలువైన స్కాలర్షిప్‌లను విద్యార్థుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లో నేరుగా డిపాజిట్ చేసింది. ఈ స్కాలర్షిప్‌ల ద్వారా విద్యార్థులు తమకు అవసరమైన పుస్తకాలు, దుస్తులు ఇతర విద్యాసంబంధిత అవసరాలను సమకూర్చుకోవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు.అనాథ విద్యార్థులు ఎవరు దిక్కు లేనివారమని నిరాశ చెందకూడదన్న ఉద్దేశంతో బాలవికాస సంస్థ సామూహిక పుట్టినరోజు వేడుకలను ఆహ్లాదకరంగా నిర్వహించి, పిల్లల ముఖాల్లో చిరునవ్వులు తీసుకొచ్చింది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు గ్రాసరీ కిట్లను కూడా అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇషా హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ యోజిత, రేడియాలజిస్ట్ రాధిక, డాక్టర్ జగదీశ్వర్, పంచాయతీరాజ్ ఇంజనీర్ పరశురాములు హాజరై బాలవికాస సోషల్ సర్వీస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు. బాల వికాస సోషల్ సర్వీస్ సొసైటీ బాధ్యులు లత, హేమలత, రామేశ్వరి, కళ్యాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మీ కష్టార్జితాన్ని ఇలా ఇన్వెస్ట్ చేయండి..!

# ప్రభుత్వ గ్యారెంటీతో అద్భుతమైన రాబడి









ప్రతి ఒక్కరూ సురక్షిత పెట్టుబడి కోరుకుంటారు. పోస్ట్ ఆఫీస్ కిసాన్ వికాస్ పత్ర (ఖఖా) పథకం 7.5 శాతం ఆకర్షణీయ వడ్డీ రేటుతో మీ డబ్బును 9 సంవత్సరాల 7 నెలల్లో రెట్టింపు చేస్తుంది. ఇది నష్టం లేని, 100 శాతం స్థిర రాబడిని అందించే ప్రభుత్వ పథకం. రూ.1000 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు.

ప్రతి ఒక్కరూ తాము సంపాదించే డబ్బు సురక్షితంగా ఉండాలని కోరుకుంటారు. కొంతమంది తమ డబ్బును సరైన చోట పెట్టుబడి పెట్టడం ద్వారా దాని విలువను పెంచుకోవాలని చూస్తారు. ఈ ఆశతో చాలా మంది తమ డబ్బును వేర్వేరు ప్రదేశాలలో పెట్టుబడి పెడతారు. అయితే మంచి రాబడితో పాటు సురక్షితమైన చోటు పెట్టుబడి పెడితే భవిష్యత్తుపై భరోసా ఉంటుంది.

1 / 5


అలాంటి ఓ ఇన్వెస్ట్‌మెంట్ స్కీమ్ గురించి మాట్లాడుకుంటే.. పోస్ట్ ఆఫీస్ ప్రత్యేకమైన పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం సహాయంతో మీరు నేరుగా రెట్టింపు రాబడిని పొందవచ్చు. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే నష్టం వచ్చే ప్రమాదం లేదు. దీనితో పాటు మీరు 100 శాతం స్థిర రాబడిని పొందుతారు.

2 / 5

ఈ స్కీమ్ పేరు.. కిసాన్ వికాస్ పత్ర (ఖఖా). మీరు ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెడితే ప్రతి సంవత్సరం 7.5 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటు పొందవచ్చు. ఈ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి మీకు కనీసం 18 సంవత్సరాల వయస్సు ఉండాలి. ప్రత్యేకత ఏమిటంటే మీరు ఈ పథకంలో రూ.1000 నుంచి పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే మీరు ఈ పథకంలో గరిష్టంగా ఏదైనా రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. ఏ భారతీయ పౌరుడైనా సమీపంలోని పోస్టాఫీసుకు వెళ్లి ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి ఖాతా తెరవవచ్చు.

3 / 5

కొన్ని పథకాలలో మీరు ఒకసారి పెట్టుబడి పెట్టిన తర్వాత మీరు పెట్టుబడి పెట్టిన డబ్బును ఒక నిర్దిష్ట కాలం వరకు



ఉపసంహరించుకోలేరు. కానీ ఈ పథకంలో మీ ఆర్థిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని, మీరు ఎప్పుడైనా డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతించబడతారు. ఈ పథకం కిసాన్ వికాస్ పత్ర మీకు 7.5 శాతం వడ్డీ లభిస్తుంది. అలాగే మీరు రెండున్నర సంవత్సరాల తర్వాత ఎప్పుడైనా పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు.

4 / 5

మీరు ఈ పథకంలో పెట్టుబడి పెడితే మీ డబ్బు తక్షణమే రెట్టింపు అవుతుంది. ప్రస్తుత వడ్డీ రేటును పరిగణనలోకి తీసుకుంటే, మీ డబ్బు 9 సంవత్సరాల 7 నెలల్లో రెట్టింపు అవుతుంది. ప్రత్యేకత ఏమిటంటే ఈ పథకంలో ఎటువంటి ప్రమాదం లేదు.

## క్రెడిట్ కార్డ్ రిపోర్ట్‌లో SMA అంటే ఏంటో తెలుసా..? అది ఎంత ముఖ్యమంటే..?

క్రెడిట్ రిపోర్ట్‌లో కనిపించే అనేది బ్యాంకులు ఇచ్చే ముందస్తు హెచ్చరిక సంకేతం. ఇది జరిమానా కాదు, కానీ జువీ× లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు చెల్లింపులో జాప్యాన్ని సూచిస్తుంది. ాహీూ-0, ాహీూ-1, ాహీూ-2 వంటి వివిధ దశలు రుణ జాప్యం తీవ్రతను చూపుతాయి, చివరకు చీూాకి దారితీయవచ్చు. ప్రస్తుతం క్రెడిట్ కార్డ్ వాడకం సర్వసాధారణమైపోయింది. ఈ డిజిటల్ యుగంలో క్రెడిట్ కార్డులు మన రోజువారీ అవసరాలలో భాగమయ్యాయి. అయితే మీరు ఎప్పుడైనా మీ క్రెడిట్ రిపోర్ట్‌ను తెరిచినప్పుడల్లా దానిపై ాహీూ అని ఉంటుంది. చాలా మంది దీన్ని ఒక జరిమానా అనుకుంటారు. నిజానికి ాహీూ అనేది జరిమానా కాదు, కానీ బ్యాంక్ ఇచ్చిన 'ముందస్తు హెచ్చరిక సంకేతం'. మొబైల్ బ్యాటరీ తక్కువగా ఉన్నప్పుడు నోటిఫికేషన్ వచ్చినట్లే మీ లేదా క్రెడిట్ కార్డ్ బిల్లు సకాలంలో చెల్లించనప్పుడు బ్యాంకులు అప్రమత్తమవుతాయి. అనేది కాదు, కానీ ఫైన్ పడేముందు చివరి హెచ్చరిక. మీరు దానిని సకాలంలో నిర్వహిస్తే, రుణాలు, క్రెడిట్ కార్డులు, తక్కువ వడ్డీ ఆఫర్లు మీ చేతుల్లోకి వస్తాయి. అందుకే ాహీూని తేలికగా తీసుకోవడం చాలా కష్టంగా ఉంటుంది. బిజినెస్ స్టాండర్డ్‌లో ప్రచురితమైన ఒక వార్తా నివేదిక ప్రకారం పూర్తి రూపం 'స్పెషల్ మెన్షన్ అకౌంట్ల. చెల్లింపులతో స్వల్ప సమస్య ఉన్న ఖాతాలను గుర్తించడానికి బ్యాంకులు లేదా చీదీఖీజలకు ఇది ఒక మార్గం. ఉదాహరణకు, మీ రుణ లేదా క్రెడిట్ కార్డ్ కనీస చెల్లింపు 90 రోజులు ఆలస్యమైతే, అది క్రెడిట్ నివేదికలో ాహీూగా కనిపిస్తుంది. మొత్తంమీద ఇది కస్టమర్ సకాలంలో చెల్లించడం లేదని, అతని ఖాతా ప్రమాదంలో ఉందని ఒక రకమైన హెచ్చరిక. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ని మూడు భాగాలుగా విభజించింది. ఇందులో ాహీూ-0, ాహీూ-1,2 ఉన్నాయి.




1 నుండి 30 రోజులు ఆలస్యం (చిన్న డిఫాల్ట్)

31 నుండి 60 రోజులు ఆలస్యం (కేసు తీవ్రంగా మారుతోంది)

61 నుండి 90 రోజుల ఆలస్యం (చాలా ఎక్కువ ప్రమాదం)

ఖాతా 90 రోజుల కంటే ఎక్కువ ఆలస్యం అయితే, ఖాతా చీూా అవుతుంది.

ప్రతి దశలో బ్యాంక్ పరిస్థితిని క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలకు (జ×జలు) నివేదిస్తుంది. ాహీూ ముఖ్య ఉద్దేశ్యం బ్యాంకుకు ముందస్తు హెచ్చరిక ఇవ్వడం, తద్వారా అది సకాలంలో చర్య తీసుకొని ఖాతా చీూాగా మారకుండా నిరోధించగలదు. క్రెడిట్ స్కోర్‌పై ాహీూ ప్రభావం ాహీూ ఖాతాలు క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. ఖాతా ాహీూ-0 నుండి ాహీూ-2కి తరువాత చీూాకి మారినప్పుడు, క్రెడిట్ స్కోర్‌పై ప్రభావం కూడా పెరుగుతుంది. ఒకటి కంటే ఎక్కువ ఖాతాలు ాహీూలో ఉంటే, స్కోర్‌పై ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది.

## వినియోగదారులకు అలర్ట్.. వచ్చే వారంలో బ్యాంకులు భారీగా సెలవులు..!



ప్రతి రోజు చాలా మంది బ్యాంకు పనుల నిమిత్తం వెళ్తుంటారు. అయితే వచ్చే వారంలో బ్యాంకులకు సెలవులు ఉండనున్నాయి. బ్యాంకు పనులకు వెళ్లే వారు బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకుని వెళ్లడం చాలా ముఖ్యం. వచ్చే వారంలో.. 19 జనవరి 2026 నుండి ప్రారంభమయ్యే వారంలో మీరు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే కొంచెం జాగ్రత్తగా ఉండటం అవసరం. తరచుగా ప్రజలు ఎటువంటి సమాచారం లేకుండా బ్యాంకు శాఖకు చేరుకుంటారు. తరువాత ఆ రోజు బ్యాంకు మూసి ఉంటుంది. అందుకే ముందస్తుగా బ్యాంకులకు ఏయే రోజుల్లో సెలవులు ఉన్నాయో తెలుసుకోవడం చాలా ముఖ్యం. వివిధ రాష్ట్రాలు, నగరాల్లో వేర్వేరు కారణాల వల్ల బ్యాంకు సెలవులు పాటిస్తారు. అందువల్ల మీ విలువైన సమయాన్ని ఆదా చేసుకోవడానికి బ్యాంకుకు వెళ్లే ముందు మీరు ఖచ్చితంగా సెలవుల జాబితాను తనిఖీ చేయాలి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (=దీ×) ప్రతి సంవత్సరం బ్యాంకు సెలవుల పూర్తి జాబితాను విడుదల చేస్తుంది. ఏ తేదీన, ఏ నగరంలో బ్యాంకులు మూసివేయబడతాయో, ఏ కారణం చేత అనేది స్పష్టంగా పేర్కొంటుంది. ఎలాంటి అసౌకర్యాన్ని నివారించడానికి ఆర్బీఐ సెలవుల జాబితాను ఒకసారి తనిఖీ చేయండి. రాబోయే వారంలో బ్యాంకులు ఏ రోజుల్లో మూసి ఉంటాయో తెలుసుకుందాం.


ఈ నగరాల్లోని బ్యాంకులు జనవరి 23న బంద్

జనవరి 23 శుక్రవారం దేశంలోని ఎంపిక చేసిన నగరాల్లో బ్యాంకులు మూసి ఉంటాయి. అగర్తల, భువనేశ్వర్, కోల్‌కతాలోని బ్యాంకులు ఈ రోజున మూసివేయబడతాయి. వివిధ రాష్ట్రాల్లో జరుపుకునే పండుగలు, ప్రత్యేక రోజులు సెలవుదినానికి కారణం. వీటిలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి, సరస్వతి పూజ, వీర్ సురేంద్ర సాయి జయంతి మరియు బసంత్ పంచమి ఉన్నాయి. అయితే, ఈ మూడు నగరాలు మినహా దేశంలోని అన్ని ఇతర ప్రాంతాలలో బ్యాంకులు యథావిధిగా తెరిచి ఉంటాయి.

జనవరి 24, 26 తేదీలలో..

జనవరి 24న దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ సేవలు ఉండవు. ఎందుకంటే జనవరి నెలలో నాల్గవ శనివారం. ప్రతి నెల నియమం ప్రకారం, నాల్గవ శనివారం అన్ని బ్యాంకులు మూసి ఉంటాయి. ఆ రోజున శాఖకు సంబంధించిన ఏ పని కూడా చేయలేము. మరుసటి రోజు ఆదివారం. దేశ వ్యాప్తంగా బ్యాంకులకు సెలవు. దీని తరువాత జనవరి 26 న కూడా దేశవ్యాప్తంగా బ్యాంకులు మూసివేయబడతాయి. ఈ రోజు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ సెలవుదినం. మీకు బ్యాంకుకు సంబంధించిన ఏదైనా ముఖ్యమైన పని ఉంటే, ఖచ్చితంగా సెలవు సమాచారాన్ని ముందుగానే తనిఖీ చేయండి.

## స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే వడ్డీ వస్తుందా? ఒక వేళ వస్తే ఎంత వస్తుందంటే..?




స్విస్ బ్యాంకులు ప్రపంచవ్యాప్తంగా గోప్యత, భద్రతకు ప్రసిద్ధి. చాలా మంది ధనవంతులు తమ డబ్బును ఇక్కడ దాచుకుంటారని నమ్ముతారు. అయితే, స్విస్ బ్యాంకులలో డబ్బు దాచుకుంటే అధిక వడ్డీ రాదు. ఇవి డబ్బు వృద్ధికి కాకుండా భద్రతకు ప్రాధాన్యత ఇస్తాయి. వాస్తవానికి, కొన్నిసార్లు నిర్వహణ ఛార్జీలు కూడా వసూలు చేస్తారు. స్విస్ బ్యాంక్ పేరు వినగానే నల్లధనం గుర్తుకు వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ధనవంతులు, రాజకీయ నేతలు లెక్కల్లో చూపని కోట్లాది రూపాయలను స్విస్ బ్యాంకులో దాచుకుంటారని చాలా మంది అనుకుంటారు. ఈ బ్యాంక్ గుర్తుకు రాగానే, కోట్ల విలువైన డిపాజిట్లు, భద్రత, గోప్యత అనే అంశాలు ఎక్కువగా చర్చకు వస్తాయి. అయితే స్విస్ బ్యాంక్‌లో డబ్బు దాచుకుంటే దానిపై వడ్డీ వస్తుందా? అనే చాలా మందిలో ఉంటుంది. ఇప్పుడు దాని గురించి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. స్విస్ బ్యాంకు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా వాటి బలమైన బ్యాంకింగ్ వ్యవస్థ, కఠినమైన నిబంధనలు, ప్రైవసీకి ప్రసిద్ధి చెందాయి. ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ధనవంతులు ఇక్కడ అనేక బ్యాంకులలో ఖాతాలను కలిగి ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న నాయకులు తమ డబ్బును ఇక్కడ దాచిపెడతారని నమ్ముతారు. ఇక్కడి బ్యాంకులలో డబ్బు సురక్షితంగా ఉంటుందని నమ్ముతారు. ఇక్కడి ఆర్థిక వ్యవస్థ రిస్క్ కంటే స్థిరత్వానికి ప్రాధాన్యత ఇస్తుంది. అందుకే స్విస్ బ్యాంకుల్లో మీ డబ్బుపై మీకు ఎక్కువ రాబడి రాదు. ఎందుకంటే ఇక్కడ డబ్బు వృద్ధి కోసం కాదు, భద్రత కోసం జమ చేస్తారు. అందుకే ఇక్కడ డబ్బు పెరగదు. స్విస్ బ్యాంకులు రిటైల్ బ్యాంక్ సేవింగ్స్ ఖాతాలపై దాదాపు 0 శాతం లేదా కొన్నిసార్లు అంతకంటే ఎక్కువ వడ్డీ రేట్లను అందిస్తాయి. కాబట్టి ఇక్కడి బ్యాంకులో డబ్బు జమ చేసినప్పుడు, అది పెద్దగా వడ్డీని సంపాదించదు. దీనికి విరుద్ధంగా, డబ్బును సురక్షితంగా ఉంచడానికి ప్రాసెసింగ్ ఫీజు వసూలు చేస్తారు. భారతీయ బ్యాంకులు డిపాజిట్లు, పొదుపులపై వడ్డీని చెల్లిస్తాయి ఎందుకంటే ఈ బ్యాంకులు డిపాజిట్ చేసిన మొత్తాన్ని అప్పుగా ఇచ్చి దానిపై భారీ లాభాలను ఆర్జిస్తాయి. ఆ మొత్తంలో కొంత భాగాన్ని ఈ డిపాజిటర్లు, పొదుపు ఖాతాదారులకు వడ్డీ రూపంలో ఇస్తారు. కానీ స్విట్జర్లాండ్ బ్యాంకింగ్ నమూనా భిన్నంగా ఉంటుంది. అక్కడి ప్రభుత్వం, కేంద్ర బ్యాంకు ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడానికి, కరెన్సీని బలంగా ఉంచడానికి పనిచేస్తాయి. అందువల్ల, స్విస్ బ్యాంకుల్లోని పొదుపు ఖాతాలు నామమాత్రపు వడ్డీ లేదా అసలు వడ్డీ ఉండదు.

### 8వ తరగతి పాసైతే చాలు.. హామీ లేకుండా

## కేంద్రం నుంచి రూ.20 లక్షల వరకు రుణం!



8వ తరగతి పాసైతే చాలు కేంద్రం నుంచి సులభంగా రుణం పొందవచ్చు. అది కూడా వ్యాపారం చేసుకుందుకు ఎలాంటి పూచికత్తు లేకుండా కేంద్రం ప్రభుత్వం రుణం అందిస్తోంది. సుమారు రూ.20 లక్షల వరకు రుణం పొందేందుకు అవకాశం ఉంటుంది.. కేంద్ర ప్రభుత్వం యువతకు, వ్యాపారం ప్రారంభించడానికి ఆసక్తి ఉన్నవారికి సహాయం చేస్తోంది. వ్యాపారాన్ని ప్రారంభించడానికి లేదా విస్తరించడానికి రూ.20 లక్షల వరకు రుణాలను అందిస్తోంది. ఎటువంటి హామీ అవసరం లేదు. ఇది పూచీకత్తు లేని రుణం. ఈ భారత ప్రభుత్వ పథకం గతంలో రూ.10 లక్షల వరకు మాత్రమే రుణాలను అందించింది. కానీ ఇప్పుడు రుణ పరిమితిని రూ.20 లక్షలకు విస్తరించారు. ఖీ2024-25 బడ్జెట్ ప్రసంగం సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రుణ పరిమితిని రూ.20 లక్షలకు రెట్టింపు చేశారు. ఈ సాయం అందించే పథకం పేరు పథకం ప్రధాన్ మంత్రి ముద్ర యోజన (ూవీవీ). ఇది నాలుగు కేటగిరిలలోని వ్యాపారాలకు రుణాలు అందిస్తుంది. తద్వారా వారు కాలక్రమేణా తమ వ్యాపారాలను విస్తరించుకోవచ్చు. శిశు కేటగిరీ కింద రూ.50,000 రుణం, కిషోర్ కేటగిరీ కింద రూ.50,000 నుంచి రూ.5 లక్షల వరకు, తరుణ్ కేటగిరీ కింద రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు, తరుణ్ ప్లస్ కింద రూ.10 నుంచి 20 లక్షల వరకు రుణం ఇస్తారు. ప్రధానమంత్రి ముద్ర యోజనను మోడీ ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. ఇది ప్రత్యేకంగా సొంతంగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారి కోసం రూపొందించారు. 8వ తరగతి ఉత్తీర్ణులైనా ఏ భారతీయ పౌరుడైనా ఈ పథకం కింద దరఖాస్తు చేసుకోవచ్చు. ఎటువంటి విద్యా అర్హతలు అవసరం లేదు. ఈ పథకం కింద ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, నివాస ధృవీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యాపార ప్రణాళిక, కేవైసీ పత్రం, ఆదాయ రుజువు కలిగి ఉండటం అవసరం. అయితే నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఎందుకంటే ఈరోజుల్లో రుణం పొందాలంటే ఎంతో ప్రాసెస్ ఉంటుంది. అలాంటి ఎలాంటి పూచికత్తు లేకుండా రుణం పొందాలంటే అన్ని అర్హతలు ఉండాల్సిందే.

## వెండి ధర భారీగా పడిపోనుందా..? రికార్డ్ స్థాయి నుంచి మొదలైన పతనం.. కొనసాగుతుందా?



బలమైన డాలర్, ఫెడ్ వడ్డీ రేటు అంచనాలు, నిరుద్యోగ డేటా మెరుగుదల, అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడంతో గత వారం వెండి ధరలు గణనీయంగా పడిపోయాయి. జూవీజుశలో 5.5 శాతం తగ్గి 88.537 డాలర్ల వద్ద ముగిసింది. జవీజు మార్జిన్లు పెంచడం కూడా దీనికి కారణం. బలపడుతున్న ఖూ డాలర్, ఫెడ్ వడ్డీ రేటు తగ్గింపు అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా, అమెరికా -- ఇరాన్ ఉద్రిక్తతలు తగ్గడం గత వారం బంగారం, వెండి అమ్మకాలకు కారణం అయ్యాయి. వెండి ధరలు ఔన్సుకు 93.70 డాలర్ల రికార్డు స్థాయి నుండి దాదాపు 5.5 శాతం తగ్గాయి. శుక్రవారం, జూవీజుశలో వెండి ఔన్సుకు 88.537 డాలర్ల వద్ద ముగిసింది. ఇది దాదాపు ఒకే రోజు 4.15 శాతం తగ్గుదల. వెండి ధరలను నియంత్రించడానికి అమెరికా ప్రభుత్వం మార్జిన్లను పెంచడం వంటి సాంప్రదాయ పద్ధతులను ఆశ్రయించవచ్చని కొందరు వ్యాపారులు భావిస్తున్నారు. చికాగో మర్కంటైల్ ఎక్స్ఛేంజ్ (జవీజు) వెండిపై మార్జిన్లను పెంచినప్పుడు గతంలో అలాగే చేశారు. అవసరమైతే మరిన్ని మార్జిన్ పెంపుదలలు చేయవచ్చు. బలమైన డాలర్, ఫెడ్ పాలసీకి సంబంధించిన అంచనాలు, మెరుగైన నిరుద్యోగ డేటా కారణంగా వెండి ఒత్తిడిలో ఉందని సెబీ-రిజిస్టర్డ్ కమోడిటీ నిపుణుడు అనుజ్ గుప్తా తెలిపారు. ఇంకా, జనవరి, ఫిబ్రవరి 2026 వెండి ఫ్యూచర్స్ కాంట్రాక్టులపై జవీజు మార్జిన్లను 45 శాతానికి పెంచింది, ఇది అధిక స్థాయిలో కొనుగోళ్లను తగ్గించవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో వెండి ఔన్సుకు 82 డాలర్ల కంటే తక్కువగా ఉండి తిరిగి పుంజుకోకపోతే, ధర గరిష్ట స్థాయికి చేరుకుందని భావించవచ్చని పేస్ 360కి చెందిన అమిత్ గోయల్ అంటున్నారు. అదేవిధంగా వీజశలో ధర కిలోకు రూ.2,70,000 కంటే తక్కువగా ఉంటే, లాభాల బుకింగ్ కాలం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. బంగారం-వెండి నిష్పత్తి 52 కంటే తక్కువగా ఉంది, అంటే వెండి ప్రస్తుతం బంగారం కంటే ఖరీదైనది. ఇది వెండి ధరలలో సంభావ్య దిద్దుబాటును సూచిస్తుంది, అయినప్పటికీ ఇంకా కొంత పెరుగుదలకు అవకాశం ఉంది 1980లో హంట్ బ్రదర్స్ కాలంలో వెండి ధర గణనీయంగా పెరిగిందని, కానీ తరువాత ధర 49 డాలర్ల నుండి 11 డాలర్లకి పడిపోయిందని అనుజ్ గుప్తా వివరించారు. 2011లో గరిష్ట స్థాయి తర్వాత దాదాపు 75 శాతం తగ్గుదల కూడా కనిపించింది. అదేవిధంగా గరిష్ట స్థాయి తర్వాత ఈసారి గణనీయమైన తగ్గుదల ఉంటుందని భావిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం అంతర్జాతీయ మార్కెట్లో వెండికి 8,283 డాలర్ల బలమైన మద్దతు. ధర 92 డాలర్ల కంటే ఎక్కువగా పెరిగితే, అది 95.100 డాలర్లకి చేరుకోవచ్చు. వీజశలో మద్దతు రూ. 2,80,000/2,83,000 వద్ద ఉంది మరియు రూ. 2,95,000 కంటే ఎక్కువగా కదులుతే రూ. 3,05,000, రూ. 3,20,000 మధ్య స్థాయిలకు దారితీయవచ్చు. మొత్తంమీద, వెండి హెచ్చుతగ్గులు కొనసాగవచ్చు, కాబట్టి పెట్టుబడిదారులు జాగ్రత్తగా ముందుకు సాగాలని సూచించారు.

## జనవరి 29న పార్లమెంట్‌లో సమర్పించనున్న కేంద్రం.. దీని ప్రాముఖ్యత ఏంటి?



బడ్జెట్ అంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయం, వ్యయాల అంచనా. ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఉంది? ఎంత ఆదాయం వస్తుంది? ఎంత అప్పు వస్తుంది? ఏ ప్రాజెక్టులు, విభాగాలకు ఎంత డబ్బు అందుతుంది? అనే విషయాలను ముందుగానే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) ఆర్థిక సర్వే గురువారం జనవరి 29న విడుదల కానుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక వ్యవహారాల విభాగం రూపొందించిన సర్వే పత్రాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రతులను సమర్పిస్తారు. ప్రధాన ఆర్థిక సలహాదారు నేతృత్వంలోని బృందం ఈ నివేదికను తయారు చేసి ఆర్థిక మంత్రిత్వ శాఖకు సమర్పిస్తుంది. ఈ సంవత్సరం బడ్జెట్ సమావేశాల మొదటి భాగం జనవరి 28న ప్రారంభమై ఫిబ్రవరి 13 వరకు కొనసాగుతుంది. బడ్జెట్‌ను ఫిబ్రవరి 1న ప్రవేశపెడతారు. సాధారణంగా ఆర్థిక సర్వే నివేదికను బడ్జెట్ ప్రతులను ముందు రోజు ప్రవేశపెడతారు. కానీ ఈసారి దానిని కొంచెం ముందుగానే ప్రవేశపెడుతున్నారు.

**ఆర్థిక సర్వేలో ఏముంది? దాని ప్రాముఖ్యత ఏమిటి?**

బడ్జెట్ అంటే వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఆదాయం, వ్యయాల అంచనా. ప్రభుత్వానికి ఎంత ఆదాయం ఉంది? ఎంత ఆదాయం వస్తుంది? ఎంత అప్పు వస్తుంది? ఏ ప్రాజెక్టులు, విభాగాలకు ఎంత డబ్బు అందుతుంది? అనే విషయాలను ముందుగానే నిర్ణయించడం లేదా అంచనా వేయడం ద్వారా బడ్జెట్‌ను తయారు చేస్తారు. అయితే ఆర్థిక సర్వే దేశ ఆర్థిక వ్యవస్థ స్థితిని పరిశీలిస్తుంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశ మొత్తం ఆర్థిక పనితీరును ఇది విశ్లేషిస్తుంది. వ్యవసాయం, పరిశ్రమలతో సహా వివిధ రంగాల పనితీరును కూడా సమీక్షిస్తారు. ఈ సర్వేలో జిడిపి వృద్ధి, ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు మొదలైన ఆర్థిక పారామితులకు సంబంధించిన డేటా సంపద ఉంది. ఇది ప్రభుత్వ భవిష్యత్తు ఆర్థిక, ఆర్థిక విధానాలపై సూచనలను కూడా అందిస్తుంది.


## టాలీవుడ్ నటుడు అల్లరి నరేశ్ కుటుంబంలో విషాదం...

### ఈవీవీ వెంకట్రావు కన్నుమూత...

పశ్చిమ గోదావరి/**ఆకాంక్ష జనవరి 20:** పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడిలో టాలీవుడ్ నటుడు అల్లరి నరేశ్ కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ దర్శకుడు, దివంగత ఈవీవీ సత్యనారాయణ తండ్రి ఈవీవీ వెంకట్రావు (90) వృద్ధాప్య సమస్యలతో బాధపడుతూ ఉదయం తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన ఆరోగ్యం కొంతకాలంగా క్షీణించడంతో కుటుంబ సభ్యులు సమీపంలోనే ఉండి సేవలు అందిస్తున్న నేపథ్యంలోనే ఈ విషాదం చోటు చేసుకుంది. ఈవీవీ వెంకట్రావుకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, ఆయన పెద్ద కుమారుడు ప్రముఖ దర్శకుడు ఈవీవీ సత్యనారాయణ 2011లోనే కన్నుమూశారు. అలాగే వెంకట్రావు సతీమణి వెంకటరత్నం 2019లో మరణించారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వెంకట్రావు మృతి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిచివేసింది.తాత మరణ వార్త తెలుసుకున్న అల్లరి నరేశ్, ఆర్యన్ రాజేష్‌తో పాటు వారి కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. సినీ, రాజకీయ, సామాజిక వర్గాలకు చెందిన పలువురు వెంకట్రావు మృతిపై సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఈవీవీ కుటుంబంతో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ పలువురు ప్రముఖులు సంతాప సందేశాలు పంపించారు.ఈవీవీ వెంకట్రావు అంత్యక్రియలు ఈరోజు సాయంత్రం 4 గంటలకు పశ్చిమ గోదావరి జిల్లా నిడదవోలు మండలం కోరుమామిడిలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

### ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్

## 2026 వన్యప్రాణి గణన ప్రారంభం....



మంచిర్యాల/**ఆకాంక్ష జనవరి 20:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని ముత్యంపల్లి సెక్షన్ పరిధిలో ఆల్ ఇండియా టైగర్ ఎస్టిమేషన్2026 కార్యక్రమంలో భాగంగా వన్యప్రాణి గణనను ఈ నెల 20 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్ తెలిపారు. వన్యప్రాణి గణన ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ గణనలో మూడు బీట్లలో ప్రతి బీటుకు ఇద్దరు చొప్పున వాలంటీర్లను నియమించి, సమన్వయంతో సర్వే పనులు చేపట్టారు.గణనలో భాగంగా మొదటి మూడు రోజుల పాటు శాఖాహార జంతువులకు సంబంధించి ట్రాన్సెక్ట్ లైన్ సర్వే నిర్వహించనున్నారు. ఈ సర్వేలో రెండు కిలోమీటర్ల పరిధిలో జంతువుల ఉనికి, సంచారం, ఆహార లభ్యత తదితర అంశాలపై సమాచారం సేకరిస్తారు. అనంతరం వచ్చే మూడు రోజులు మాంసాహార జంతువులపై ప్రత్యేకంగా ట్రైల్ లైన్ సర్వే నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఐదు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వన్యప్రాణుల పాదముద్రలు, విసర్జితాలు, వెంటికలు, చెట్లపై గీసిన గీతలు, భూమిపై పొర్లాడిన అచ్చులు వంటి ముఖ్యమైన గుర్తులను నమోదు చేస్తారు.సేకరించిన సమస్త సమాచారాన్ని ఎం స్ట్రైప్స్ ఎకలాజికల్ యాప్‌లో నమోదు చేసి కేంద్ర స్థాయికి పంపుతామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఈ వన్యప్రాణి గణన ద్వారా అడవుల్లోని పులులు సహా ఇతర వన్యప్రాణుల సంఖ్య, సంరక్షణ స్థితి, జీవావాసాలపై స్పష్టమైన అవగాహన లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అటవీ సంరక్షణ, వన్యప్రాణి రక్షణకు ఈ గణన కీలకంగా ఉపయోగపడుతుందని అధికారుల అభిప్రాయం వ్యక్తం చేసారు.

### జైనూర్‌లో విద్యుత్ వినియోగదారుల

## సమస్యల పరిష్కార కార్యక్రమం...



ఆసిఫాబాద్/**ఆకాంక్ష జనవరి 20:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలో ఈ నెల 21వ తేదీన విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఏడీఈ డి. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగ దారులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు ప్రత్యక్షంగా పరిష్కారం చూపే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి సీజీఆర్‌ఎఫ్ చైర్మన్ నారాయణతో పాటు సభ్యులు రామకృష్ణ, కిషన్, రాజ గౌడ్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. జైనూర్ మండల కేంద్రంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి జైనూర్, కెరమెరి, తిర్యాని, సిర్పూర్ (యు), లింగాపూర్ మండలాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు హాజరై తమ విద్యుత్ సంబంధిత సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఏడీఈ శ్రీనివాస్ కోరారు. విద్యుత్ బిల్లులు, సరఫరా అంతరాయం, మీటర్ల సమస్యలు తదితర అంశాలపై వినియోగదారులు వినతులు సమర్పించవచ్చని ఆయన తెలిపారు.

## వీధి కుక్కల హింసపై రష్మీ గౌతమ్ ఆవేదన....




హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 20:** హైదరాబాద్ జిల్లా సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ వేదికగా వీధి కుక్కలపై జరుగుతున్న హింసను నిరసిస్తూ నిర్వహించిన సమావేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృత చర్చకు దారి తీసింది. ఈ సమావేశంలో ప్రముఖ నటి రేణు దేశాయ్, యాంకర్ రష్మీ గౌతమ్ పాల్గొని మూగజీవాల పట్ల జరుగుతున్న క్రూరత్వాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా రష్మీ గౌతమ్ భావోద్వేగంగా మాట్లాడుతూ కేవలం మనకు ఇబ్బందిగా ఉన్నాయనే కారణంతో మూగజీవాలకు విషమిచ్చి చంపడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. ఒకప్పుడు సమాచార వ్యవస్థ కోసం పావురాలను, ఎలుకల నివారణ కోసం కుక్కలను మనుషులే వినియోగించుకున్నారని గుర్తు చేస్తూ, సాంకేతికత పెరిగిన తర్వాత అవి అవసరం లేవన్న భావనతో వాటిని అంతమొందించడం అమానవీయమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో ఆమె చేసిన వ్యాఖ్యలు మరింత చర్చనీయాంశమయ్యాయి. రేపు పొద్దున వృద్ధాప్యంలో తల్లిదండ్రులు మనకు భారంగా మారితే, వాళ్లను కూడా అనవసరమని భావించి ఇలాగే చంపేస్తామా అని ప్రశ్నిస్తూ, మానవత్వం ఎక్కడికి పోయిందని నిలదీశారు.ఏదైనా సమస్య ఉంటే మున్సిపల్ అధికారులు, చట్టపరమైన మార్గాల ద్వారా పరిష్కరించుకోవాలే తప్ప, సామూహికంగా కుక్కలను చంపడం నేరమని ఆమె స్పష్టం చేశారు. మూగజీవాల పట్ల కనీస మానవత్వం చూపించాలని, వీధి కుక్కల జనాభా నియంత్రణకు శాస్త్రీయ పద్ధతులు అమలు చేయాలని రష్మీ సూచించారు. ప్రాణాలు తీయడం ఎట్టి పరిస్థితుల్లోనూ పరిష్కారం కాదని, ఇది సమాజాన్ని మరింత క్రూరత్వం వైపు నడిపిస్తుందని హెచ్చరించారు.పూర్వకాలంలో మన సంస్కృతిలో మొదటి రొట్టెను ఆవుకు, చివరి రొట్టెను కుక్కకు పెట్టే సంప్రదాయం ఉండేదని గుర్తు చేసిన ఆమె, ఆ మానవత్వాన్ని మర్చిపోయి నేటి సమాజం నిర్దాక్షిణ్యంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో చేసిన వ్యాఖ్యలు జంతు హక్కులపై మరోసారి సమాజం ఆలోచించాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## సెల్‌ఫోన్ వాడొద్దని కూతురిని మందలించిన తల్లి...

### మనస్తాపంతో కూతురు ఆత్మహత్య..

### గేమ్ ఆడొద్దన్న మాటే ప్రాణాంతకం...

### మెదక్ జిల్లా ముత్తాయిపల్లిలో హృదయ విదారక ఘటన...

మెదక్/**ఆకాంక్ష జనవరి 20:** మెదక్ జిల్లా ముత్తాయిపల్లి గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్నందుకు తల్లి మందలించిందన్న మనస్తాపంతో శిరీష (కిశోర వయస్సు) ఎలుకల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు వెంటనే గమనించి సమీప ఆసుపత్రికి తరలించినప్పటికీ, చికిత్స పొందుతూ శిరీష మృతి చెందింది.స్థానికుల కథనం ప్రకారం, శిరీష ఇటీవల కాలంగా సెల్‌ఫోన్‌కు ఎక్కువగా అలవాటు పడిందని, చదువుపై దృష్టి పెట్టాలని తల్లి పలుమార్లు సూచించిందని తెలిపారు. ఈ క్రమంలోనే సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్న సమయంలో తల్లి మందలించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శిరీష, ఆవేశంలో ఎలుకల మందు తాగినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను తక్షణమే ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరిస్థితి విషమించి చికిత్స ఫలించలేదు.ఈ ఘటన గ్రామంలో విషాద ఛాయలు అలుముకుంది. బాలిక మరణంతో కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. చిన్న విషయాలకే కిశోరులు తీవ్రంగా ప్రభావితమవుతున్న పరిస్థితులపై గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సెల్‌ఫోన్ వినియోగంపై తల్లిదండ్రుల పర్యవేక్షణతో పాటు పిల్లల మానసిక స్థితిపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇసుక కూపన్ జారీపై పోలీసు అధికారి దౌర్జన్యం...

### ఉద్యోగం పీకేస్తా.. బట్టలిడిపిస్తా...

### పోలీసు అధికారి సంచలన వ్యాఖ్యలు..

### పంచాయతీ కార్యదర్శికి ఫోన్‌లో బెదిరింపులు...


### సోషల్ మీడియాలో ఫోన్ సంభాషణ వైరల్...

జమ్మికుంట/**ఆకాంక్ష జనవరి 20:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ఇసుక కూపన్ జారీ వ్యవహారంలో ఓ పోలీసు అధికారి హద్దులు దాటి వ్యవహరించిన ఘటన కరీంనగర్ జిల్లా జమ్మికుంట ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. సాటి ప్రభుత్వ ఉద్యోగి అయిన గ్రామ పంచాయతీ కార్యదర్శిపై అసభ్య పదజాలంతో బెదిరింపులకు దిగిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని ఓ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు ఇసుక సరఫరా చేయడానికి ప్రభుత్వం కూపన్ విధానాన్ని అమలు చేస్తోంది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు, మంజూరు పత్రాలు స్వీకరించి నిబంధనల ప్రకారం ఇసుక టోకెన్లు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో ఈ నెల 8న ఓ లబ్ధిదారుడు ఇసుక అవసరమని దరఖాస్తు చేయగా, సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి కూపన్ జారీ చేసినట్టు తెలిసింది.అయితే, ఈ కూపన్ జారీపై ఆగ్రహం చెందిన హుజూరాబాద్ డివిజన్‌లోని ఓ పోలీస్ స్టేషన్‌కు చెందిన పోలీసు అధికారి కార్యదర్శికి ఫోన్ చేసి తీవ్రంగా దూషించినట్టు సమాచారం. వైరల్ అయిన ఆడియోలో 'ఎప్పటి డేట్ ఎప్పుడు రాసిస్తున్నవ్..? తమాషాలు గిట్ల జేస్తున్నవా...? ఉద్యోగం చేయ బుద్ధయితలేదా..? ఏమనుకుంటున్నవ్ నువ్వు...? నీ ఉద్యోగం పీకేపిస్తా.. నీ బట్టలిడిపిస్తా.. వెంటనే స్టేషన్‌కు రా' అంటూ బెదిరించినట్టు స్పష్టంగా వినిపిస్తోంది.పోలీసు అధికారి మాటలతో భయాందోళనకు గురైన పంచాయతీ కార్యదర్శి వెంటనే స్టేషన్‌కు వెళ్లినట్టు సమాచారం. అక్కడ కూడా అతడిని ఇష్టానుసారంగా తిట్టి అవమానించినట్టు బాధితుడు తన సహచరులకు, సంఘం నాయకులకు వాపోయినట్టు తెలిసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే విధులు నిర్వర్తించిన తనపై ఈ విధమైన దౌర్జన్యం తగదని కార్యదర్శి వేదన వ్యక్తం చేసినట్టు సమాచారం.ఈ ఘటన వెలుగులోకి రావడంతో పంచాయతీ కార్యదర్శుల సంఘం తీవ్రంగా స్పందించింది. పోలీసు అధికారి ప్రవర్తనను ఖండిస్తూ మంగళవారం మండల కేంద్రంలో అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్టు సంఘం నాయకులు తెలిపారు.సాటి ప్రభుత్వ ఉద్యోగిపై బెదిరింపులకు పాల్పడటం చట్ట విరుద్ధమని, సంబంధిత పోలీసు అధికారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.పోలీసు అధికారి బహిరంగంగా క్షమాపణ చెప్పే వరకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన ఇసుక కూపన్ల జారీని నిలిపివేయాలన్న తీర్మానం చేసే దిశగా చర్చలు సాగుతున్నట్టు సమాచారం. ఈ నిర్ణయం అమలైతే ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయే ప్రమాదం ఉందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆడియోపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేపడతారా... బాధిత పంచాయతీ కార్యదర్శికి న్యాయం జరుగుతుందా..? అన్న అంశాలు ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఒకవైపు పోలీసు శాఖ ప్రతిష్ఠకు భంగం కలిగేలా ఈ ఘటన ఉందన్న విమర్శలు వినిపిస్తుండగా, మరోవైపు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై ఇలాంటి సంఘటనలు ప్రతికూల ప్రభావం చూపుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

## పెద్దపల్లి జిల్లాలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ శిలాఫలకం ధ్వంసం...

### కుట్రపూరిత చర్యగా ఆరోపణలు...

### నిందితులపై నాన్‌బైలబుల్ కేసులు నమోదు చేయాలి: బొంకురి కైలాసం...



పెద్దపల్లి, **ఆకాంక్ష జనవరి 20:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని 24, 25 వార్డుల పరిధిలో నిర్మాణానికి ఉద్దేశించిన అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ ఘటనపై స్థానిక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసనకు దిగారు. ప్రజాప్రయోజనార్థం నిర్మించాల్సిన కమ్యూనిటీ హాల్‌కు సంబంధించిన శిలాఫలకాన్ని కావాలనే కూల్చివేయడం వెనుక కుట్ర దాగి ఉందని వారు ఆరోపించారు.గతంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సుమారు 19 లక్షల రూపాయల నిధులు మంజూరై ఉండగా, అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే దశలో ఇలాంటి విద్రోహ చర్యకు పాల్పడటం దుర్మార్గమని సామాజిక కార్యకర్త బొంకురి కైలాసం తీవ్రంగా మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఎవరి వ్యక్తిగత ఆస్తి కాదని, ఇది సమాజం మొత్తం ఉపయోగించుకునే ప్రజా ఆస్తి అని స్పష్టం చేశారు. సామాజిక సమానత్వానికి ప్రతీక అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ పేరుతో నిర్మించాల్సిన భవనంపై దాడి చేయడం అమానుష చర్యగా అభివర్ణించారు.ఈ ఘటనకు బాధ్యులైన వారిని వెంటనే గుర్తించి, కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చట్టం ముందు ఎవ్వరూ అతీతులు కాదని నిరూపించేలా నిందితులపై నాన్‌బైలబుల్ కేసులు నమోదు చేయాలని పోలీసులను కోరారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా జిల్లా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎస్సీ కాలనీ వాసులు బొంకురి రమేష్, మాచర్ల రమేష్, అంతర్గం శ్రీనివాస్, మాచర్ల నర్సయ్య, కుక్క సుధాకర్, బొంకురి శ్రీధర్, మాచర్ల పోచాలు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అంబేద్కర్ ఆశయాలకు భంగం కలిగించే ఇలాంటి చర్యలను ప్రజలు సహించబోరని హెచ్చరిస్తూ, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.

## ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలి....

### ప్రతి మస్జిద్, ఈద్గాల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ...

### రంజాన్ మాసం ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్...



పెద్దపల్లి, **ఆకాంక్ష జనవరి 20:** ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహించుటకు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్ల పై ఆర్డిఓ బి.గంగయ్య, సురేశ్ లతో కలిసి, కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని అన్ని మండలాల్లో , గ్రామీణ ప్రాంతాల్లోనూ మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్లు కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.హోటళ్లు 24 గంటలు నడిపేందుకు గల అవకాశాలను పరిశీలించి పోలీసు శాఖ సూచనలు అందిస్తుందని అన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం విద్యుత్ సరఫరా మరింత మెరుగ్గా ఉంటుందని అన్నారు. మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రిస్తాన్లో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు.గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మస్జిద్ వద్ద నిరంతరం విద్యుత్ సరఫరా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. పండగ సందర్భంగా షాపింగ్ కోసం మార్కెట్ వద్ద పెద్ద ఎత్తున మహిళలు వచ్చే అవకాశం ఉన్నందున అవసరమైన భద్రత ఏర్పాట్లు చేస్తామని, ప్రతి మసీదు వద్ద పార్కింగ్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మస్జిద్ సమీపంలో ఎక్కడైనా దేవాలయాలు ఉంటే అక్కడ ఎటువంటి ఘర్షణలకు తావు లేకుండా సామరస్యంగా ఉండేలా పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు.అనంతరం తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ పాఠశాలల, కళాశాలలో 2026-2027 ప్రవేశాల పోస్టర్ ను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్, తహసిల్దార్ రాజ్ కుమార్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ సన ఫక్రుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళా ప్రత్యేక వైద్య శిబిరం విజయవంతం....

### 59 మందికి గర్భస్థ సమస్యలు,131 మంది గర్భిణీలకు ప్రత్యేక పరీక్షలు...

ఆసుపత్రి డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ వి.శేఖర్





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 20:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో మంగళవారం నాడు నిర్వహించిన ఆరోగ్య మహిళా ప్రత్యేక ఆరోగ్య, వైద్య శిబిరం విజయవంత మైనట్లు డిప్యూటీ సూపరెంటెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు.ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ జీవితకాలం ఆరోగ్యంగా ఉండుటకు ముందస్తుగా వారి సాధారణ ఆరోగ్యం, గర్భాశయ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు.స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ సుప్రియ వైద్య బృందం ఈరోజు వచ్చిన 190 మంది మహిళలకు ప్రత్యేకంగా పలు ఆరోగ్య, వైద్య పరీక్షలు నిర్వహించారు.59 మందికి గర్భస్థ సమస్యలు ఉన్నట్లు గుర్తించారు.వీరికి ప్రత్యేకంగా మూత్ర రక్త పరీక్షల తో పాటు అల్ట్రా సౌండ్ స్కానింగ్, గర్భాశయపు క్యాన్సర్, మూత్ర,రక్త పరీక్షలు నిర్వహించారు.చికిత్స తో పాటు అందుబాటులోని మందులు ఆస్పత్రిలో ఉచితంగా అందజేశారు. ఆసుపత్రికి వచ్చిన ప్రతి గర్భిణీ ఆరోగ్యంగా ఉండేటట్లు ప్రత్యేకంగా స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ శృతి, డాక్టర్ శ్రావణి, డాక్టర్ కావ్య డాక్టర్ సుదీప్తి, డాక్టర్ మని, డాక్టర్ శిరీష వారిని పరీక్షించి పలు సూచనలు, చికిత్సలు అందించారు. ప్రతి గర్భిణీ సుఖ ప్రసావం పొందే విధంగా చర్యలు తీసుకున్నారు.గర్భస్థ సమయంలో,ప్రసవ సమయంలో,ప్రసవానంతరం ఆరోగ్య జీవితం ఉండేందుకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. గర్భస్థ సమయంలో 102 అంబులెన్స్ ప్రతి గర్భిణీ వినియోగించుకోవాలని సూచించారు. పురిటి నొప్పులు వచ్చినప్పుడు, ఫిట్స్, బిపి, ఇతర ఆరోగ్య అత్యవసర సమయంలో రవాణాకు గర్భిణీలు తప్పనిసరిగా 108 అంబులెన్స్ సేవలు ఉచితంగా వినియోగించుకోవాలని ప్రత్యేకంగా సూచించారు. ప్రతి గర్భిణీ హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరెంటెంట్ మంజుల, హెడ్ నర్స్ పద్మ,నర్సింగ్ అధికారులు ఎం.ఆనంద్, లలిత,రజిత,పద్మ, చిన్న చిన్నమ్మ, సుబేదా, పద్మావతి,రేణుక హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి,సుజాత, అనిత, జ్యోతి, విజయలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## ఊర్కొండ పేటలో ఘనంగా రథోత్సవం...

### పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రత్యేక పూజలు...





నాగర్‌కర్నూల్/ఆకాంక్ష జనవరి 20: నాగర్‌కర్నూల్ జిల్లా ఊర్కొండ పేటలోని శ్రీ శ్రీ శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన రథోత్సవం భక్తిశ్రద్ధలతో, వైభవంగా సాగింది. ఈ కార్యక్రమానికి జడ్చర్ల శాసనసభ్యులు గౌరవ శ్రీ జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ఆరాధనలు చేసి ఆశీస్సులు పొందిన ఎమ్మెల్యే, అనంతరం రథోత్సవాన్ని దర్శించి భక్తులతో కలిసి స్వామివారి నామస్మరణలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, ఊర్కొండ క్షేత్రం రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిందని, ఇక్కడి సంప్రదాయాలు, ఉత్సవాలు తరతరాలుగా ప్రజల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథోత్సవాన్ని విజయవంతం చేశారు.

### కేంద్ర బలగాలలో ఉద్యోగం

## సాధించిన యువతకు అభినందనలు...

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



పెద్దపల్లి , **ఆకాంక్ష జనవరి 20:** కేంద్ర బలగాలలో ఉద్యోగం సాధించిన యువతకు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రత్యేక అభినందనలు తెలిపారు.కేంద్ర బలగాలలో ఉద్యోగాలు సాధించిన యువకులకు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో తెలంగాణ స్టేట్ పోలీస్ కానిస్టేబుల్ ఎస్సై పరీక్షల కోసం నిర్వహించిన 3 నెలల ఉచిత శిక్షణ కోర్సులో పాల్గొన్న దాసం శ్యామ్, బి. ప్రశాంత్ లకు సి.ఐ.ఎస్.ఎఫ్ లో , రావవవేని స్వప్న కు బి.ఎస్.ఎఫ్ కేంద్ర బలగాలలో కానిస్టేబుల్ గా ఉద్యోగులు రావడం జరిగిందని, భవిష్యత్తులో వీరు మరింత కష్టపడి జీవితంలో ఎన్నో విజయాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com